స్థాపితము 9.5 రిజిస్టర్ నెం ఎ 22

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 64 : : హైదరాబాద్, గురువారం 9-3-1961 : : 4 పేజీలు; 7 నయాపైసలు

యోగాసనాల ద్వారా మధుమేహ చికిత్స

కొత్తఢిల్లీ, మార్చి 8: యోగవ్యాయామ పద్ధతులద్వారా మధుమేహ నివారణకు జరిగిన ప్రయోగ ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయని నేడు రాజ్యసభలో ఆరోగ్య మంత్రి డి. పి. కర్మార్కర్ దయాభాయి పాటిల్ వేసిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

న్యూఢిల్లీలో విశ్వాయతన యోగాశ్రమం వారు మధుమేహ చికిత్సకై ఒక శిబిరాన్ని ఆధ్వర్యం నిర్వహించారు. దీనిలో యోగాసనాల ద్వారా చికిత్స పొందిన 28 రోగులలో 18 గురికి వ్యాధి బాగా నయమైంది. ఐదుగురికి సంతృప్తికరమైన ఫలితం లభించినది. ముగ్గురు డాక్టర్లు ఈ ఫలితాల పరిశీలించారు. కేంద్ర ఆరోగ్య మంత్రాంగం ఈ పద్ధతి చికిత్సపై ఒక కరపత్రాన్ని ప్రచురింప నిర్ణయించినదని శ్రీ కర్మార్కర్ తెలిపారు.

వరంగల్లులో టూరిస్టు బస్సు సర్వీసు

హైద్రాబాదు, మార్చి 8

వరంగల్లులో చూడదగిన చారిత్రక ప్రదేశాలను ఖిల్లా, పాతాల సరస్సు, రామప్ప సరస్సు, రామప్ప ఆలయం మొదలయినవి చూసేందుకై స్పెషల్ టూరిస్టు బస్సును ఈ నెల 5న వరంగల్లులోని ప్రాంతీయ యాత్రికి సమాచార కేంద్రం వారు నడిపారు. ప్రజలు అధిక సంఖ్యలో సందర్శించడానికి వీలుగా యీ ట్రిప్పుకు ఆరు రూపాయలు మాత్రమే చార్జి నిర్ణయించటమయింది. ఆదివారాల నాడు వరంగల్లులో ఇలాంటి ట్రిప్పులు ఇకముందు ఏర్పాటు చేయబడుతాయి.

గ్రామాధికారుల వంశ పారంపర్య హక్కు రద్దు ప్రతిపాదన

ఈశాన్య రైల్వేలో రైలు ప్రమాదం

11గురి మృతి, 39 మందికి గాయాలు: రాజ్యసభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8

ఈ ఉదయం ఈశాన్య రైల్వేలోని కిషన్‌గంజ్ కథియాడ్ సెక్షన్‌లో ఒక ప్రయాణికుల బండి. గుడ్సు బండి ఢీకొన్న ప్రమాదంలో 11 మంది చనిపోయారు; 39 గురు గాయపడ్డారు.

నేడు రాజ్యసభలో రైల్వేలశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి యీదుర్ఘటనను గురించి వెల్లడించారు.

ప్రమాద స్థలానికి రైల్వేల మంత్రి వెళ్తున్నారు. ప్రమాద స్థలంలో ఇప్పటికి ఆరు శవాలు వెలికితీయబడ్డాయి. గాయపడిన 39 గురిలో 11 మంది తీవ్రపరిస్థితిలో ఉన్నారు.

నిలిచిఉన్న గుడ్సు బండిని ప్యాసింజర్ బండి ఢీకొన్నందున రెండుప్రయాణీకుల పెట్టెలు ఒకదానిలో ఒకటి యిరికాయి; 5 గుడ్సు వ్యాగన్లు పట్టాలు తప్పాయి. గాయపడ్డవారికి కథియాడ్, పూర్ణియాల్లోని ఆసుపత్రుల్లో చికిత్స చేస్తున్నారు. యీ సాయంత్రానికి రైలుదారి బాగుపరచబడుతుందని శ్రీ రామస్వామి ప్రకటిస్తూ రైల్వేల ఇన్‌స్పెక్టర్ యీ ప్రమాదంపై విచారణ జరుపుతారని తెలిపారు. శ్రీ కె. సంతానం ప్రశ్నకు జవాబిస్తూ ప్రమాదంపై న్యాయ విచారణ జరిపించే విషయం ఆలోచిస్తామన్నారు. నష్ట పరిహారాల రెల్లింపునకు ఉత్తర్వులు పంపబడ్డాయా అన్న ప్రశ్నకాయన ఎప్పుడూ ఒకే తీరు ఉత్తర్వులు ఆ నిమిత్తం సిద్ధంగానే ఉంటాయన్నారు. బహుశా మృతుల సంఖ్య పెరుగవచ్చునేమోనని శ్రీ రామస్వామి అన్నారు.

మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ రాజ్యసభాధ్యక్షత వహించిన ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఒక ప్రకటన చేశారు.

ఖారిఫ్ పంట

హైద్రాబాద్, మార్చి 8

1960-61 లో రాష్ట్రంలో ఖారిఫ్ ధాన్యాలు 17,50,800 ఎకరాల విస్తీర్ణంలో వేసినట్లు అంచనా. నిరుటి విస్తీర్ణం 18,54,200 ఎకరాలు. అంటే నిరుటిమీద యీ ఏటివిస్తీర్ణం 6 శాతం తగ్గిందన్నమాట.

అనంతపురం, చిత్తూరు, ఆదిలాబాదు జిల్లాలలో మాత్రం నిరుటిమీద ఎక్కువ విస్తీర్ణంలోనూ మిగతా అన్ని జిల్లాలలో తక్కువ విస్తీర్ణంలోనూ వేసినట్లు తెలుస్తోంది.

జూలైనుండి సెప్టెంబరు మధ్య వరకు వర్షాలు సరిగా పడని కారణంగా మొదట్లో పైరులు దెబ్బతిన్నాయి. ఆతరువాత తగిన వర్షాలు కురవగానే పంట కొంతవరకు కోలుకున్నది.

ఈ ఏడు మొత్తం ఉత్పత్తి 2,07,200 టన్నులు ఉండవచ్చని అంచనా, నిరుడు 1,22,700 టన్నులు పండాయి. దీన్నిబట్టి నిరుటికంటె యీ సంవత్సరం ఉత్పత్తి 19 శాతం తగ్గుతున్నది.

ఖైర్తాబాద్ మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగా, శ్రీ ఎం. చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ డి. సత్యపాల్, కోశాధిపతిగా శ్రీ పి. నరసింహా ఎన్నికైనారు. కార్యదర్శిగా శ్రీ డి. వి. దేవేందర్ నామినేటయ్యారు. మరో 8 గురు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థకు చెందిన ఆంధ్రప్రదేశ్ శాఖ సర్వసభ్య సమావేశం వచ్చే నెల ఏప్రిల్ 8 వ తేదీ సాయంత్రం 4 గంటలకు రాజభవన్‌లో జరుగుతుంది.

నేపాలీ బృందం హైద్రాబాదు సందర్శన

హైద్రాబాదు, మార్చి 8

నేపాలు దేశానికి చెందిన 15 మంది సభ్యులు గల ఒక సుహృద్భావ బృందం మద్రాసు నుంచి ఆదివారం నాడు రైలులో హైద్రాబాదు చేరుకున్నది. నగరంలో చూడదగిన ప్రదేశాలు సందర్శించడమేకాక, పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు సాంఘిక సంక్షేమశాఖ నిర్వహిస్తున్న షెడ్యూల్డు కులాల హాస్టళ్ళను కూడా చూశారు.

బృందానికి ముఖ్య మంత్రి "గ్రీన్ లాండ్స్"లో మధ్యాహ్నం విందు చేశారు. బృందం నాయకుడు ముఖ్య మంత్రికి నేపాలీ పాదరక్షల జతను కానుకగా ఇవ్వగా ముఖ్యమంత్రి బదులుగా సభ్యులందరికి నిర్మిల్ ప్లేటులను బహూకరించారు.

ఒక రోజు కార్యక్రమం తర్వాత, బృందం ఆదివారే వారణాసికి రైలు దేరి వెళ్ళింది. నగరం పరిశుభ్రతకు, షెడ్యూల్డు కులాల అభివృద్ధికి రాష్ట్రంచేస్తున్న కృషిని వారు ఎంతో కొనియాడారు.

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయము సుల్తాన్‌బజారులో

19-3-61 సాయంత్రం 5 గంటలకు శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారి కవిత్వము గూర్చి, 20-3-61 వ తేదీ సా॥ 6 గంటలకు వారి పాండిత్యము, ప్రతిభనుగూర్చి శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన సభలు జరుగుతవి.

ఈ నెల 7 వ తేదీన పరమపదించిన కేంద్ర హోం మంత్రి పండిత్ పంత్‌ను రాష్ట్రపతి దర్శించి వారి భౌతిక కాయాన్ని పుష్పమాలలతో అలంకరించారు. ఈ చిత్రంలో వారు వినమ్ర వినత వదనులై శ్రద్ధాంజలిని ఘటిస్తుండటాన్ని చూడవగును.

ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులకు పింఛను పథకము

కేంద్రంకొంతవ్యయాన్ని భరించిన రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టదలచినట్లు విద్యామంత్రి వెల్లడి

హైద్రాబాదు, మార్చి 8

ప్రభుత్వేతర పాఠశాలలందు పనిచేయు ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం కొంతభాగాన్ని భరించినట్లయితే ఒక పింఛను పథకాన్ని ప్రవేశపెట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిందని నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు చెప్పారు.

1961-62 విద్యా పద్దు క్రింద రు. 17,48,08,000 బడ్జెట్ డిమాండ్లను మంత్రి నేడు శాసనసభలో ప్రవేశపెట్టారు.

సెకండరీ విద్యా విషయంలో తృతీయ ప్రణాళిక యందు తలపెట్టిన ముఖ్యాతి ముఖ్యవిషయ మున్నత పాఠశాలలను హైయర్ సెకండరీ పాఠశాలలుగా మార్చుటని, వచ్చే సంవత్సరం 70 ఉన్నత పాఠశాలలను అప్ గ్రేడ్ చేయుటకు సంకల్పించబడిందని, పెరుగుచున్న సెకండరీ విద్యావసరాలను తీర్చు తలంపుతో మాధ్యమిక ఉన్నత పాఠశాలలను అధిక సంఖ్యలో తెరుచుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవని విద్యామంత్రి తెలిపారు.

"తృతీయ ప్రణాళికా కాలంలో 6-11 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలందరికి నిర్బంధ, ఉచిత విద్యను ప్రభుత్వం తలపెట్టింది. 1961-62లో 6-7 సంవత్సరాల పిల్లలు యీ పథకం క్రిందికి వస్తారు" అని ఆయన అన్నారు.

సంస్కృత భాష-ప్రత్యేకోద్యోగి

సంస్కృత భాషను వ్యాపింపజేయుటకు రాష్ట్ర మంతటికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు విద్యామంత్రి ప్రకటించారు. బేసిక్ విద్యా సమస్యలను పరిశీలించుటకు ఒక ప్రత్యేక సంఘంకూడ నియమింపబడింది. ఈ సంఘ నివేదిక ఈమాసాంతములోగానే అందగలదని ఆశింపబడుచున్నదన్నారు విద్యామంత్రి.

"ఆంధ్ర, తెలంగాణ ప్రాంతములందు విద్యాశాఖలోనున్న పరిపాలనా విభేదాలను తొలగించువని బాదాపూర్తిఅయినది. డి పార్టుమెంటల్ ప్రొసీజరు నిబంధనలను కూడ ఒకే విధముగా మార్చుపనిచురుకుగా సాగుచున్నది" అని విద్యామంత్రిచెప్పారు.

ప్రస్తుత 8 సంవత్సరాల ప్రాథమిక విద్యా సిలబస్‌ను 7 సంవత్సరాలకు తగ్గించి 1, 2 తరగతులందు ఈ విద్యా సంవత్సరము తత్ప్రకారము అమలు చేయబడుచున్నది. ఇంకో 5 సంవత్సరాలలో 7 సంవత్సరాల సిలబస్ అన్ని తరగతులకు వర్తిస్తుంది.

విశ్వవిద్యాలయాలకు రు 96 6 లక్షల గ్రాంటు

"ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కళాశాలలసంఖ్య 53 నుండి 68కు పెరిగింది. రాష్ట్రమందలి మూడు విశ్వవిద్యాలయాలు విస్తృతి అభివృద్ధి పథకాలను చేపట్టినవి. ప్రభుత్వము విశ్వవిద్యాలయాలకు అభివృద్ధిగ్రాంట్ల క్రింద రు. 96 6 లక్షలు మంజూరు చేసింది."

ప్రతిజిల్లా పరిషత్తు క్రింద సెకండరీ పాఠశాలలు అధికమైనందున అనుభవజ్ఞుడైన విద్యాశాఖాధికారి సహాయం లేకుండా వాటిని నిర్వహించుట కష్టమైనది. కనుకనే రాష్ట్రమందలి ప్రతి జిల్లా పరిషత్తుకు జిల్లా విద్యాశాఖాధికార్ల స్కేలులో విద్యాశాఖడిప్యూటి సెక్రెటరీ గజిటెడ్ పదవులు ఇరవై ప్రభుత్వంచే మంజూరుచేయబడినవని విద్యామంత్రి విశదంచేశారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ స్కేళ్లు

అన్ని అనుబంధ కళాశాలలందు విశ్వవిద్యాలయాల గ్రాంట్ల కమిషన్ స్కేళ్ళను ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చర్చలందు పాల్గొన్న ముగ్గురుకాంగ్రెస్, కమ్యూనిస్టు స్వతంత్రప్రజాలకుచెందిన సభ్యులు వాదించారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ సాంకేతిక విద్యా సౌకర్యాలు పెంచింపబడాలని కోరారు.

అన్ని సెకండరీ పాఠశాలలలో ఒకే విధమైనపాఠ్యాగంధాలను ప్రవేశపెట్టాలని సకలార్థ సాధకోన్నత పాఠశాలలందు 10 వివిధ వృత్తులందు శిక్షణకు అవకాశాలు కల్పించాలని కూడ ఆయన కాంక్షించారు.

శ్రీ గోపాల్ రావుఎక్బోటే(కాం) మాట్లాడుచు విద్యాశాఖకు కేటాయించబడిన మొత్తము చాలా స్వల్పమన్నారు. ఏదేశమైనా పారిశ్రామిక రంగంలో వ్యవసాయరీత్యా అభివృద్ధి చెందాలంటే విద్యాభివృద్ధి మొదట జరుగాలన్నారు శ్రీ గోపాల్ రావు.

కళాశాలలందు తెలుగు బోధనా భాషగా ప్రవేశపెట్టాలని ఉపాధ్యాయులస్థితిని బాగుపరచాలని శ్రీ నాగినేని వెంకయ్య (స్వ) కోరారు.

అంతటి తోచర్చ రేపటికివాయిదా పడింది.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన

లోకసభలో అధికార ప్రతిపాదనపై చర్చ

కొత్తఢిల్లీ, మార్చి 8

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడ్తూ రాష్ట్రపతిచేసిన ఉత్తర్వుపై నేడు లోకసభలో అధికారతీర్మానంపై చర్చ ప్రారంభమైనది. ఈ సందర్భంగా రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టడాన్ని కేంద్రహోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి సమర్థించారు. రేపు గూడా ఈ తీర్మానంపై చర్చ జరుగగలదు. ఒరిస్సాగవర్నర్ రాష్ట్రంలోని అన్ని పార్టీల అభిప్రాయాన్ని గ్రహించే పమంత్రివర్గాన్ని ఏర్పాటుచేసేస్థితిలో లేనందున రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టవని శ్రీ శాస్త్రి చర్చను ప్రారంభిస్తూ తెలిపారు.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల ప్రాథమిక పనులు

ప్రారంభింపబడినవని శాసన సభలో మంత్రి శ్రీ అల్లూరి వెల్లడి

హైద్రాబాదు, మార్చి 8

గోదావరి నదిపై పోచంపాడు దగ్గర ఒక మధ్య తరగతి ప్రాజెక్టు, కృష్ణా నదిపై శ్రీశైలం దగ్గర ఒక జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మించుటకు ప్రాథమిక పనులు ఆరంభించబడినవని నేడు ఆంధ్రప్రదేశ్ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు శ్రీ కాసిరెడ్డి తెలియజేశారు.

"ఈ రెండు ప్రాజెక్టుల బ్లూప్రింట్లు పరిణాళికా సంఘ అంగీకారమునకు తృతీయ ప్రణాళికలో చేర్చు నిమిత్తం కేంద్ర ప్రభుత్వమునకు అందజేయబడినవి. ఈలోగా రోడ్లువేయుట; సిబ్బంది గృహాలు, గోదాము షెడ్లు నిర్మించుట, తదితర ప్రాథమిక పనులు ప్రారంభింపబడినవి" అని ఆయన చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ వీలైనంత త్వరగా పోచంపాడు ప్రాజెక్టును తృతీయ పరిణాళికలో చేర్పించుటకు ప్రభుత్వం శక్తివంచన లేకుండా యత్నిస్తుందని, యీ విషయంలో కేంద్రప్రభుత్వమునకు ఎన్నో పర్యాయాలు నచ్చచెప్పుట జరిగిందని, పని త్వరలోనే ప్రారంభించబడగలదని శాసనాశిస్తున్నట్లు శ్రీ అల్లూరి చెప్పారు.

ప్రాజెక్టు కవసరమగు 61 టి ఎంసిల నీరు 1951 ఒడంబడికలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకించిన నీటికన్నా అధికం కాదు గనుక యీవిషయంలో మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారము అవసరంలేదని కేంద్ర ప్రభుత్వమునకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిందని కూడ ఆయన విశదం చేశారు.

తెలంగాణ సెక్యూరిటీలు, మిగులు మొత్తం రు. 18 కోట్లనువినియోగించి ప్రాజెక్టుపూర్తిసాధ్యమైనంతత్వరగా ఆరంభించవచ్చని శ్రీ టి. ఎల్లమంచారెడ్డి అభిప్రాయపడగా మంత్రి ఆయనతో యేకీభవించారు.

చివర పేజీ చూడుడు

రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో గలదని రెవెన్యూమంత్రి వెల్లడి

ఏడాది లోగా హరిజనులకు బంజర్ల పంపకం పూర్తి

ఆంధ్ర, తెలంగాణాలలో ఒకేరేటు భూమి పన్ను విధింపునకు బిల్లు సిద్ధం

హైద్రాబాద్, మార్చి 8

రాష్ట్రశాసనసభ నేడు భూమిశిస్తు, జిల్లా పరిపాలన, జమీందార్ల నష్టపరిహారపు రెవెన్యూశాఖ పద్దుల రు. 8.75 కోట్లమేరకు ఆమోదించినది.

ఆంధ్ర, తెలంగాణాలో ఒకే రేటుపై భూమిపన్ను విధింపునకు బిల్లు సిద్ధముగాఉన్న అది ప్రస్తుత సమావేశములో చర్చకు వచ్చే అవకాశంలేదని తమ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి పేర్కొన్నారు.

పదిరూపాయలు అంతకు తక్కువ భూమిశిస్తు చెల్లించే వారికి పన్నులేకుండా చేయాలన్న కీ. శే. ప్రజాశం పంతులు సూచనను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించినట్లు యీ వేళ శాసన సభలో ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రకటించారు.

భూకమతాల గరిష్ఠ పరిమితిని అమలు పరుస్తున్న ప్రస్తుత కాలంలో ప్రకాశంగారి సూచనను అమలుపరిచేట్లయితే ప్రభుత్వానికి భూమి శిస్తు ద్వారా ఆదాయం బాగా తగ్గిపోతుంది. దాదాపు 10 సంవత్సరాలలో కుటుంబసభ్యుల సంఖ్య పెరుగుదల ద్వారా వ్యక్తికుండేభూమి తక్కువైపోయి ఆ సూచనవల్ల భూమి శిస్తు ఆదాయం దాదాపు మృగ్యమైపోతుంది అని కేంద్రంఅభిప్రాయం వ్యక్తపరిచిందని రెవిన్యూ మంత్రి శ్రీ రంగారెడ్డి తన శాఖ పద్దులపై చర్చకు జవాబిస్తూ నేడు అసెంబ్లీలో వివరించారు.

ప్రతిపక్షాలవారు తెచ్చిన కోతతీర్మానాలన్నీ తోసివేయబడినప్పుడు భూమిశిస్తు, జిల్లాపరిపాలన, జమీందార్లకు నష్టపరిహారం మున్నగు విభాగాలక్రిందగల రెవెన్యూ శాఖ పద్దు 8-75 కోట్లకు శాసనసభ ఆమోదం తెలిపింది.

ఆంధ్రతెలంగాణాలలో ఒకేరేటు భూమిపన్ను విధించేందుకు బిల్లు సిద్ధముగా ఉందనీ ప్రస్తుత అసెంబ్లీలో అది చర్చకు రాకపోవచ్చునని జనరల్ ఎన్నికలతర్వాత కొత్త అసెంబ్లీలోనే అది పరిశీలనకు వస్తుందనికూడా శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు తెలిపారు. ప్రభుత్వ బంజర్లను భూములేని పేదవారికి ఇచ్చేకార్యక్రమం ఏడాదిలోగా పూర్తికావచ్చునని కూడా ఆయన ప్రకటించారు. రాష్ట్రంలో భూములులేని పేదవారిలో 90 శాతం హరిజనులే కనుక బంజర్లపంపకంవల్ల హరిజనులకు అన్యాయం జరగవచ్చునన్న కొందరి సభ్యులుచేసిన వాదనను మంత్రి నిరాకరించారు. బంజర్లను ఆక్రమించుకొని ఉన్న హరిజనులను తొలగించి వాటిని రాజకీయాధిపతులకు కేటాయిస్తున్నారన్న ఆరోపణనుకూడా ఆయనఖండించారు.

గ్రామాధికారుల వంశపారంపర్యాధికారం రద్దుకావాలన్న ప్రతిపాదన ప్రభుత్వపరిశీలనలో ఉందనికూడా రెవిన్యూమంత్రి చెప్పారు. వంశపారంపర్యాధికారం రాజ్యాంగవిరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పుఇచ్చివున్నందున ఆపద్ధతిని ప్రభుత్వం రద్దుపరచవలసి ఉందనికూడా శ్రీ కె. వి. రంగారెడ్డి తమ జవాబుప్రసంగంలో తెలిపారు.

కాంగోపై ఉన్నత స్థాయి చర్చలు

టానానారివె, మార్చి 8

స్టేన్లివిల్లిలోని లుముంబా అనుకూల ప్రభుత్వ నాయకుడు అంటోనిగిజెంగా లేకుండానే కాంగోపై ఇక్కడ శిఖరాగ్ర సమావేశం ప్రారంభమైనది. దీనికి కసావుబు పోంటే లియోపాల్డువిల్లి ప్రభుత్వ ప్రధాని ఇలియో ఆల్బర్ కాంటోంబి (కసాయ్ రాష్ట్రం) హాజరయినారు.

కటాంగాలోని సమితి మొరాక్కో సైన్యం

లియోపాల్డువిల్లి, మార్చి 8

కటాంగాలో ఉంచబడిన సమితి మొరాక్కో సైనికులు 800మంది లియోపాల్డువిల్లి రాష్ట్రంలోవచ్చి పనిచేయడానికి నిరాకరించారని, వీరిని తీసుకొని రావడానికి కమినా విమానాశ్రయానికి వెళ్లినవిమానం ఖాళీగా తిరిగివచ్చినదని తెలుస్తున్నది.

ఈ మొరాక్కో సైనికులు మొరాక్కో రాజు హసేన్‌నుండి తమకు ఉత్తర్వు లభించాలని కోరారట.

ఆంధ్రలో పాలిటెక్నిక్‌లు

మూడింటిస్థాపనకు సిఫారసు

మద్రాస్, మార్చి 8

హైద్రాబాద్ కాకినాడలలో బాలికలకై పాలిటెక్నిక్‌ల ఏర్పరచుటకు అఖిలభారత సాంకేతికవిద్యా దక్షిణప్రాంతీయ కమిటీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిఫారసుచేసింది. ఈ కమిటి శ్రీ కాకుళంలోను ఒక పాలిటెక్నిక్‌ను ఏర్పరచవలసినదిగా సిఫారసుచేసింది.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం

ప్రధానినెహ్రూచే ప్రాక్‌పశ్చిమ సంబంధాల సమీక్షతో ప్రారంభం

లండన్, మార్చి 8

కామన్‌వెల్తు ప్రధాన మంత్రుల పదిరోజుల సమావేశము నేడు లంకాస్టర్ భవనంలో ప్రారంభమయినది. బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ కామన్‌వెల్తు సభ్యరాజ్యాల ప్రధానుల ఆహ్వానించినారు.

తర్వాత సమావేశపు ఎజెండా ఆమోదింపబడినమీదట గత మేనెలలో ప్యారిస్‌లో శిఖరాగ్ర చర్చలు విఫలమయినప్పటినుండి ప్రాక్పశ్చిమ సంబంధాలు పరీక్షగా ఉన్నవి నమీక్షించబడినది. ఎజెండాలోని నాల్గు ప్రధానాంశాలు ఇవి:-

(1) నిరాయుధీకరణ అణ్వాయుధ ప్రయోగాలనిషేధం (2) ఐక్యరాజ్య సమితి భవిష్యత్ వ్యవస్థ (3) కాంగో లావోస్ లాంటి తక్షణ అంతర్జాతీయ సమస్యలు (4) కామన్‌వెల్తులో దక్షిణాఫ్రికాఉనికి. సైప్రెస్ నుంచిరాలోనెను కామన్‌వెల్తులోనికి చేర్చుకొనడం.

కామన్‌వెల్తు ప్రధానుల సమావేశం జరుగుతుండగా లంకాస్టర్ భవనం వెలుపల దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగినవి.

భారత ప్రధాని నెహ్రూ కామన్‌వెల్తు ప్రధానుల సమావేశాన్ని ప్రాక్ పశ్చిమ సంబంధాల సమీక్షతో ప్రారంభించారు. సాధారణంగా ఈ సమావేశాలకు అధ్యక్షత వహించే బ్రిటిష్ ప్రధానే చర్చను ప్రారంభించడం సాంప్రదాయం కాని గత పది సమావేశాలకు హాజరయిన భారత ప్రధానినే చర్చను ప్రారంభించవలసినదిగా మాక్మిలన్ కోరాడు. నెహ్రూ తర్వాత కెనడా పాకిస్తాన్, నైజీరియా, న్యూజీలాండ్, రొడేషియా, నయాసాలాండ్ ఫెడరేషన్ మలయా నాయకులు ప్రసంగించారు.

కాంగోలోని నడ్జిలి విమానాశ్రయం

లియోపాల్డువిల్లి, మార్చి 8

లియోపాల్డువిల్లికి ఆవలగల నడ్జిలి విమానాశ్రయాన్ని కాంగో సైనికులకు అప్పగించ సమితి కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి రాజేశ్వర దయాళ్ నిరాకరించాడు.

ఆంధ్ర ఆయిల్ కేక్ అసోసియేషన్

హైద్రాబాదు, మార్చి 8

వేరుసెనగ ఆముదాల పిట్టు అమ్మడానికై ఆంధ్ర ఆయిల్ కేక్ అసోసియేషన్ ఇక్కడ ఏర్పడినది. దీని కార్యాలయం కిషన్‌గంజ్‌లో కలదు. టోకర్ సిలాల్జి కపాడియా అధ్యక్షులు ఛాన్జి లక్కమ్సి కార్యదర్శి వేణుగోపాల్ ఇనాని కోశాధికారి.

పండిత్ పంత్‌కు ఎం. పి. ల శ్రద్ధాంజలి

కొత్తఢిల్లీ, మార్చి 8

పార్లమెంట్ భవనం సెంట్రల్ హాలులో సమావేశమై అన్ని పక్షాలు గ్రూపులకు చెందిన పార్లమెంట్ సభ్యులు పండిత్ పంత్ మరణం తీర్చరాని లోటని తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సభకు కేంద్ర మంత్రి మొరార్జీ దేశాయి అధ్యక్షత వహించారు. అన్ని పార్టీల నాయకులు పండిత్ పంత్ గుణగణాలు కొనియాడుతూ శ్రద్ధాంజలి ఘటించారు. సభ్యులందరు రెండు నిముషాలు నిశ్శబ్దాన్ని పాటించారు.

కటాంగానుండి ఫ్రెంచికల్నల్ బహిష్కారం

పనానారివె, మార్చి 8

కటాంగా సైన్య పునర్‌నిర్మాణానికి పిలువబడిన ఫ్రెంచి పారాట్రూపు కల్నల్ రోగర్ ట్రింక్విర్ మ వెంటనే ఎలిజబత్‌విల్లినుండి వెళ్ళిపోవలసినదిగా కటాంగా ప్రభుత్వం ఆదేశించినది,

శంకుస్థాపనజరిగి 14నెలలైనాప్రారంభం కాని డ్రెయినేజి స్కీం

తెనాలిలో జనసంఘ సమావేశంలో విమర్శ

తెనాలి, మార్చి 8

తెనాలిలోముఖ్యపోలులోగుంటూరు జిల్లా కు చెందిన మండలజనసంఘ కార్యకర్తలు మార్చిన సమావేశమై రాలోవు ఎన్నికలదృష్ట్యా ప్రొటీపులోభి వృద్ధికి, నిధి సేకరణకు పలయ నిర్మాణకార్యక్రమములను నిర్ణయించుకొనిరి. స్థానిక జనసంఘ కార్యకర్తల సమావేశము శ్రీ యల్. రామనాథ రావు అధ్యక్షతను జరిగినది. రాలోవు ఎన్నికలలో ఈజిల్లాలో పది ఎసెంబ్లీ, ఒకలోకసభా స్థానములకు పోటీచేయుటకు నిర్ణయించుకోబడింది. డా॥ వి. యస్. కృష్ణమృతికి, తెనాలితాలూకా అన్నవరంవద్ద సంగడి ప్రమాదములో నలుగురు స్త్రీలమృతికి సంతాపము వెల్లడించబడింది.

తెనాలిలో డ్రెయినేజి స్కీము అమలుజరుపుటకు శంకుస్థాపన జరిగి పదునాలుగు మాసములైనప్పటికి పని ప్రారంభముకాలేదు. కాని వెంటనే డ్రెయినేజి స్కీము అమలుజరుపవలసినదిగా స్థానిక పురపాలకసంఘమును, ప్రభుత్వమును కోరుచూ జనసంఘ సమావేశంలో తీర్మానించారుకూడా.

కార్యదర్శి శ్రీ ఎ. యస్. మాడిక్యారావు వందనసమర్పణతో సమావేశము ముగిసినది.

డిప్యూటీ కలెక్టర్,
మిర్యాలగూడ (నల్గొండ)
శ్రీ మహమూదలీఖాన్ సాహెబ్
వ్రాయుచున్నారు.
కొన్ని దినములనుండి కంటి జోడువాడుచున్నాను. పూర్వము వాడిన జోడు మార్చవలసి వచ్చినది. దానితో వ్రాయను, చదువను చాల శ్రమగా యుండెను. ఈ మారు డాక్టర్ లుఖ్మాన్ గారిచే నేత్రపరీక్ష జరిపించుకొనుటకు ఊహించి 1960 జులై 4వ తేది వారి నూతన షోరూం "జనతా ఆప్టిక్స్" ని జాంబజార్‌లోనుండు, హైదరాబాద్‌పోయి డాక్టర్ గారితో నా నేత్రపరీక్ష చేయించితిని. తన కార్ఖానా నుండియే ఒకకంటిజోడు చేయించి ఇచ్చిరి. అనేకవిధముల సుఖముగా ఉన్నది. నేను వారి షోరూంలో గడిపినంత వరకు వారు తమవద్దకి వచ్చురోగులతో ప్రవర్తించు విధేయతలను కనిపెట్టుచుంటిని. నిజానికి డాక్టర్ గారు చాల ఉదారతతో ఓపికతో వచ్చు రోగులను సానుభూతిగా పరిశీలింతురు. వీరు మూడు తరముల నుండి వంశపరంపరగా వచ్చు నేత్రచికిత్సానిపుణుల కుటుంబములోని వారు. ఈ అన్ని కారణాల వల్ల ముఖ్యముగా వీరి షోరూం ఏర్పాట్లనుగురించి చాలసంతసిస్తిని. వీరి వద్ద పనిచేయువారు కూడ చాల నమ్రతతో ప్రవర్తింతురు. డాక్టర్ లుఖ్మాన్ గారు వాస్తవముగా ఒక అనుభవముగల నేత్రపరీక్షానిపుణులు. తనవృత్తిలో ఆరితేరినదిట్ట. కావున అవసరము గలవారు డాక్టర్ గారి అనుభవము లాభదాయకసలహాల నుండి లాభపడగలరని కోరుచు, డాక్టర్ గారి వ్యక్తిత్వమును గూర్చి వేరే చెప్పనవసరములేదని తుదకు వారి ప్రతి పని విజయవంతమగు గాక యని ఆశిస్తూన్నాను.
తేది 4-7-60. సం॥
మీరును నేత్రపరీక్ష చేయించుకొని అనువైన కంటిజోడు వాడుకొనుటకు ప్రఖ్యాత డాక్టర్ గారి సేవను పొందగలరు.
నోట్:- మహిళలకు పర్దాపర్వాటు కలదు.

రు. 5/- లకు రేడియో

విద్యుత్, బ్యాటరీ అవసరము లేకుండా శ్రావ్యమైన సంగీతమును స్పష్టముగా వినవచ్చును. ఈ నూతన పథకము మరియు సంస్థ ప్రఖ్యాతికి ప్రవేశపెట్టబడుచున్నది రు. 5/- పోస్టేజి అదనము.
గమనిక:- పరిమితమైన స్టాక్ వెంటనే వ్రాయండి: మీ అడ్రసు ఇంగ్లీషులో పెద్ద అక్షరములలో వ్రాయండి.
American Radio Store.
P. O. Ajudhiamill Delhi.

శార్వరి సం॥ ఫాల్గుణ బ॥ సప్తమి రా. 9-13 అనూరాధ సా 4-12 గా.వ. 9-37 మొ: 11-10 వరకు
(శాలివాహన శకము: 18-12-1882)
9-3-1961 గురువారము

"వినుమిత్రుండును రజతముం గనకము బుద్ధియను నాల్గు కారణములు మర్త్యుని దారిద్ర్యము వాయుట కని దేవగురుండు సెప్పె నన్నిటిలోనన్."
— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
9 మార్చి 1961
గురువారము

సాలార్ జంగ్ మ్యూజియం

హైద్రాబాదులో చూడదగిన ప్రదేశాలలో మొట్ట మొదలు పేర్కొనదగినది సాలార్‌జంగ్ మ్యూజియం. ఈ మ్యూజియంను చూచుటకు మనదేశీయులే కాక, విదేశాల నుండి అనేకులు వచ్చి పోవుచుందురు. ఈ మ్యూజియంలోని వస్తువులు మిక్కిలి విలువగల వైనవను సత్యము అందరికి తెలిసియే యున్నది. ఒక్క వ్యక్తి విచిత్రమైన, అద్భుతమైన, అపురూపమైన, సుందరమైనయిన్ని వస్తువులను ఒకచోట సమకూర్చి, అత్యద్భుతమైన ఒక మ్యూజియంను యేర్పాటు చేయుట గొప్ప విశేషము. ఇంతగొప్ప మ్యూజియం మన దేశములో మరెక్కడను లేదని చెప్పవచ్చును. ఇందులో సమకూర్చబడిన వస్తుసముదాయము దుర్లభమై, అత్యద్భుతమై యున్నది. ఈ మ్యూజియం భారత ప్రభుత్వమునకు అప్పగించబడిన సంగతికూడ పాఠకులకు బాగుగా తెలిసియే యున్నది. ఇటువంటిమ్యూజియం ప్రైవేటు వ్యక్తుల లేక సంస్థల స్వాధీనములో నుండుట కన్న కేంద్రప్రభుత్వము స్వాధీనములో నుండుటయే సమంజసమైన పద్ధతి. ఈ నిర్ణయానికి కారణభూతమైన సాలార్‌జంగ్ ఎస్టేటు కమిటి మరియు భారతప్రభుత్వము సర్వవిధాల అభినందనీయములు.

ఈ మ్యూజియంను కేంద్ర ప్రభుత్వానికి అప్పగించినప్పుడు, అయిదు సంవత్సరాలలో యిందులోని వస్తుసముదాయము నంతయును, యిందుకొరకు ప్రత్యేకముగా ప్రభుత్వము నిర్మింపదలచిన భవనములోనికి తరలించవలెననినిర్ణయించబడియుండెను. ప్రస్తుతము యీ మ్యూజియం సాలార్‌జంగ్ భవనాలలోనే యున్నది. ఈభవనాలు మ్యూజియంకు తగినవిగా నుండలేదు. ఈ మ్యూజియం భవన నిర్మాణము కొరకు స్టేట్ లైబ్రరీ వద్ద కావలసిన స్థలమును సేకరించుట జరిగినదనియు, భవన నిర్మాణానికి కావలసిన డబ్బును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించినవనియు తెలియుచున్నది. ఈ అయిదు సంవత్సరాల కాలము త్వరలోనే గడచిపోనున్నది. కాని యే కారణము వలననో యిప్పటి వరకు భవన నిర్మాణము జరుగలేదు.

ఈ వారము హైద్రాబాదు నగరానికి వచ్చిన కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయున్ కబీరు ఒక బహిరంగసభలో గావించిన ఉపన్యాసమునందు, యీ విషయమై ప్రస్తావించి భవననిర్మాణ కార్యము చురుకుగా జరుగనందుకు ఆశాభంగమును వెల్లడిచేసియున్నారు. ఇప్పటివరకు భవనాల ప్లానులుగూడ సిద్ధము కాలేదని తెలియుచున్నది. కేంద్రప్రభుత్వము యీ భవనాల నిర్మాణము కొరకు ఒకప్రత్యేక సంఘమును యేర్పాటు చేసినదనికూడ తెలియుచున్నది. మొత్తముమీద సాలార్‌జంగ్ భవననిర్మాణ కార్యక్రమము చురుకుగా జరుగవలసిన ఆవశ్యకత కలదు. అందు చేత, యిందు కొరకు నియమించబడిన ప్రత్యేక సంఘము యీ విషయమై తగు శ్రద్ధను తీసికొని, మరొక రెండున్నర సంవత్సరాలలో పూర్తికానున్న గడువు లోపల భవన నిర్మాణము జరుగునట్లు యేర్పాటులు చేయగలదని ఆశించుచున్నాము.

కి. శే. దూపాటి వేంకట రమణాచార్యులుగారు.

సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు, కవులు, పండితులుశే షాద్రిరమణ కవులలో నొకరునైన దూపాటి వేంకట రమణాచార్యులుగారు హనుమకొండలో స్వర్గస్థులైనారను వార్త ఆంధ్ర మహాజనులకు అత్యంత సంతాపము కలిగించుచున్నది. ఆచార్యులవారు నలబది సంవత్సరాలనుండి ఆంధ్ర భాషాసేవ బహుముఖములుగా గావించియున్నారు. చరిత్ర పరిశోధనను వారు ప్రత్యేకముగా అభిమానించి యుండిరి; రెండు మూడు సంవత్సరాల నుండి జరాభారము చేతను, వ్యాధిగ్రస్తులైనందువలనను, యించుమించుగా వారు మంచమునపట్టి యుండిరి. ఆచార్యులవారి కుటుంబానికి మా సానుభూతిని తెలుపుకొనుచున్నాము.

తెలంగాణములో గ్రామగ్రామమునకు వెళ్ళి తాళపత్ర గ్రంథాలను, శాసనాలను, నాణెములను సేకరించి, వారు అమూల్యమైన పరిశోధనా సామగ్రిని సంపాదించియుండిరి.

కొంతకాలము కీర్తిశేషులైన జయంతి రామయ్య పంతులు గారి ప్రోత్సాహముతోను మరికొంతకాలము లక్ష్మణరావు పరిశోధన మండలి సహకారముతోను వీరు యీకార్యక్రమాలను నిర్వహించి యుండిరి, స్వర్గీయ శ్రీ సురవరముప్రతాపరెడ్డిగారికి వీరుమిక్కిలి ఆప్తులై యుండిరి. రమణాచార్యుల వారివద్ద అనేక తాళపత్ర గ్రంథాలు, శాసనాలు ఉన్నవి. వానిని సేకరించిభద్రపరచవలసిన ఆవశ్యకత కలదు. విద్యాశాఖ, విశేషించి ఆర్కియాలజీ శాఖ యీ విషయమై తగుశ్రద్ధ వహించగలదని ఆశించుచున్నాము.

నవారు, కుట్టుశిక్షణ కేంద్రాల స్థాపన

కస్తాల, మార్చి 8

నారాయణపురం పంచాయతిసమితికి చెందిన కస్తాల గ్రామములో బ్లాక్ ఆఫీసు ఆధ్యమున యిటీవల నవారు శిక్షణ కేంద్రము, కుట్టుమిషన్ శిక్షణ కేంద్రములకు శ్రీ పి. కృష్ణారెడ్డి (అధ్యక్షులు, గ్రామపంచాయతి బోర్డు) ప్రారంభోత్సవము జరిపిరి. శ్రీ పి. సీతారామయ్య కృతజ్ఞతలతో సభ ముగిసెను.

శాంతమూర్తి, అవిశ్రాంత కర్మిష్ఠి

పంత్‌కు శ్రద్ధాంజలి నర్పిస్తూ ఆచార్య వినోబా భావే

న్యూఢిల్లీ, మార్చి 8

ధుబ్రీకి సమీపాన గోలాకన్ నంధలి ప్రార్థన సమావేశంలో ఆచార్య వినోబాభావే పండిత్ గోవింద్ వల్లభ్ పంత్‌కు శ్రద్ధాంజలి నర్పించారు. ఆయనను ఒక గొప్ప దేశనాయకునిగా ప్రస్తుతిస్తూ ఆయనను చూచుటకు నాకవకాశము చిక్కినపుడల్లా ఆతనిలో శాంత స్వభావమును గమనించే వాడిన॥ ఆయన అన్నారు.

"పంత్‌జీ సదా అస్సాం, పంజాబ్, జబ్బల్‌పూర్, తదితర ప్రాంతాలందలి అల్లరులనుగూర్చి, దేశ సంక్షేమాన్ని గూర్చి యోచించేవారు. ఎడతెగని రుగ్మతతో లోనైకూడ విశ్రాంతి నెరుగరు. అట్టి విశ్రాంతిలేని జీవితము గడిపినందుననే ఆయన తీవ్ర వ్యాధికి గురియై మరణించు పర్యంతము గత 14 రోజులనుండి అపస్మారంలో యుండిరని నాకు అనుమానం. నేడు ఆయన మన మందరమూ చేరనున్నట్టి పరమాత్మను చేరుకున్నారు" అని వినోబా భావే అన్నారు.

కాశ్మీరు ప్రధాని సంతాపం

దేశ సేవ చేయడానికి జీవితాన్ని అంకితము చేసిన ప్రయుత దేశభక్తుడు శ్రీ గోవిందవల్లభ్‌పంత్ మరణించటం భారతదేశానికి తీరనినష్టమని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహ్మద్ శ్రీ పంత్ మృతికి సంతాపము తెలుపుతూ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ పంత్ జీవితము సర్వదా మనకు కర్తవ్యాన్ని ఉపదేశించేలా వుంటుందన్నారు కాశ్మీర్ ప్రధాని. శ్రీ పంత్ మృతికి కాశ్మీర్ ప్రజలంతా విచారిస్తున్నారని కాశ్మీరుకు దానిశ్రేయస్సుకోరే ఆప్తమిత్రుడని ప్రధాని అన్నారు. ఢిల్లీనుంచి తిరిగి వెళ్ళేముందు ఆయన భారతప్రజకు ప్రధాని నెహ్రూకు యీ సందర్భములో సానుభూతి తెలుపుతున్నామన్నారు.

శ్రీ మెహదీనవాజ్ జంగ్ సంతాపం

"శ్రీ గోవింద్ వల్లభ్‌పంత్ ఒక గొప్ప యోధుడు, రాజకీయ వేత్త, భారతదేశ సేవకుడు. ఆయన స్వాతంత్ర్య సమరంలో మిక్కిలి కష్టములు పెడుర్కొన్నాడు. కొన్ని సంవత్సరాలనుండి వారు శారీరకముగా క్షీణించియే వుండిరి. అట్టి అసమర్థత స్వాతంత్ర్య సమరములో తగిలిన గాయములవల్లనే పంత్‌జీ ధ్రుడనమ్మకము, దయార్ద్ర స్వభావము, న్యాయదృష్టి కలిగి యుండేవారు. వారెన్నో విషయాలందు మార్గదర్శకత్వము వహించారనుట నిస్సందేహం."

"దేశ సేవకు ఆయన ఒక చిహ్నం, దేశ సేవలోనే జీవితాన్ని తరించుకోవాలని ఆయన కాంక్షించారు అలాగే తరించారు కూడ అని గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీనవాజ్ జంగ్ సంతాపము ప్రకటించారు.

డాక్టరు కేస్కర్ భక్త్యంజలి

స్వర్గీయ శ్రీ గోవింద్ వల్లభ్‌పంత్‌కు జోహార్లర్పిస్తూ కేంద్ర సమాచార, రేడియోశాఖామంత్రి, డాక్టరు బి. వి. కేస్కర్ క్రింది సందేశమిచ్చారు:-

"పండిత్ గోవిందవల్లభ్‌పంత్ మరణము దేశానికి నిర్ఘాతపాతం. ప్రస్తుత క్లిష్ట సమయములో దేశానికి తీరనిలోటు. మనకు మిగిలిన స్వాతంత్ర్యోద్యమ నాయక మణులలో ఆయన ఒకరు. పార్లమెంటరీకి వ్యవహర్తగా ఆయన శక్తి సామర్థ్యాలూ, క్లిష్టసమయాలలో దేశానికి సరియైన మార్గం చూపడములో ఆయన మేధ, ఆయన సౌహార్ద స్వభావము-అందరూ, అన్ని పార్టీల వారూ ఆయనను గౌరవించి, ప్రేమించడానికి కారణాలు. అతిక్లిష్టమైన గత కొద్ది సంవత్సరాలలో, దేశానికి సారథ్యము వహించడములో ఆయన ప్రధాన మంత్రికి తోడ్పడ్డారు. రానున్న సంక్షుభిత కాలంలో ఆయన లేని లోటు అనుక్షణం కొట్టవచ్చినట్లు కనిపిస్తుంది. దేశము ఒక మహానాయకునీ, ఒక గొప్ప రాజనీతిజ్ఞుని కోల్పోయింది."

శ్రీ శ్రీ ప్రకాశ జోహార్లు

మహారాష్ట్ర గవర్నరు శ్రీ శ్రీప్రకాశ ఆకాశవాణి బొంబాయి కేంద్రము ద్వారా ఇచ్చిన ఒక సందేశములో ఈ క్రింది విధంగా పేర్కొన్నారు:

పండిత్ గోవింద వల్లభ్‌పంత్ మరణంతో, భారతదేశ ప్రజాజీవనంలో ఒక విశిష్టమైన మహావ్యక్తి అంతర్హితమైపోయినట్లయింది. ఆయన మృతి భారత దేశీయులకు తీరని దుఃఖసాగరములో ముంచింది. దాదాపు 40 సంవత్సరాలపాటు ఆయనతోపరిచయభాగ్యం కలిగివున్న నాబోటి వారికి ఆయన మరణంవల్ల కలిగిన నష్టం చెప్పనలవికానంత ఆర్తిని కలిగించడం సహజం. ఆయన సునిశితమైన మేధ, ఋజుకృతి స్ఫూర్తితో నిర్ణయాలు చేయగల ఆయన సామర్థ్యం, మానవులను గురించి, లోక వ్యవహారాలనుగురించి ఆయనకుగల పరిజ్ఞానం ఆయనతో పరిచయం ఉన్నవారందరికి తెలిసినవే.

అయితే ఆయనతో ప్రజాజీవిత రంగంలో లేదా వ్యక్తిగత జీవితంలో సన్నిహితంగా కలిసి మెలసినవారే ఆయనయొక్క కరుణార్ద్రమైన మానవీయ స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోగల్గుతారు. ఆయనకంటే పిన్నలమైన మమ్ము స్వకుటుంబీకులుగా ఆయన చూసేవారు. ఆయనమాపై అనురాగ సానుభూతులను అపారంగా కురిపించి, మాపై వ్యక్తిగతజీవితాలలోను ప్రజాసేవలోను మాకు ఎదురైన కష్టనష్టాలను ఆశాభంగాలను భరించగల శక్తిని మాలో ప్రేరేపించేవారు.

పంత్‌జీకి గొప్పజ్ఞాపకశక్తి ఉండేది. అవసరమైనప్పుడల్లా ఆయన కావలసిన వివరాలు లెక్కలు సమాచారం అంతా ఇట్టే స్ఫురణకు తెచ్చుకుని, పరామర్శ సహాయం ఏమీ లేకుండానే చెప్పివేసేవారు. ఆయన ఒకసారి ఒకరి పేరు వినడంగాని ఒకరిని చూడడంగాని జరిగితే మళ్ళీ ఎన్నటికీ మరచిపోయేవారు కారు. నిజమైన మహాపురుషులకుండే ఒక దొడ్డలక్షణంఇది.

ప్రతిపక్ష సభ్యుడుగా ఆయన అతికరుకుగా విసుర్లు విసిరేవారు. ప్రతిపక్షవారు మన దేశాన్ని పాలించే రోజులలో సంయుక్త రాష్ట్రాల(ఇప్పటిఉత్తర ప్రదేశ్ లోని)లో నేమి, కేంద్రంలోనేమి ప్రభుత్వపక్ష సభ్యులు శాసనసభలో ఆయన విసిరే విసుర్లను త్వరితంగా మరచిపోలేక పోయేవారు. అయినా ఆయన ఏమి అన్నప్పటికీ, అందులో ద్వేషభావం వుండేదికాదు అప్పటి ప్రభుత్వపక్ష సభ్యులతో ఆయన వ్యక్తిగత సంబంధాలు ఎప్పుడూ స్నేహపూర్వకంగానే వుండేవి. నిజానికిఆయనను తీవ్రంగా విమర్శించే వారికి సైతం ఆయన అంటే ఎంతో గౌరవభావంవుండేది. ఈలక్షణాల వల్లనే ఆయన మనందరికీ ప్రేమ పాత్రులయ్యారు. ఆయన మరణం మనకుతీరని లోటు.

డా॥ తుల్సీగిరి విచారం

నేపాల్ దేశీయ, విదేశీయాంగ మంత్రి డా॥ తుల్సీగిరి పండిత్ పంత్ మరణవార్త విని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు సానుభూతి సందేశం పంపారు.

ఈ సందేశంలో నేపాల్ రాజు మహేంద్ర, ఆయన ప్రభుత్వం, నేపాల్ ప్రజలు, వ్యక్తిగతంగా తాను పండిత్ పంత్ మరణ వార్తవిని విచారసాగరంలో మునిగినట్లు డా॥ గిరి పేర్కొన్నారు.

రాజాజీ విచారం

దేశంలోని అనుభవజ్ఞులైన కార్యకర్తలలో ఒకరు రాలిపోవటం తట్టిలించింది. ఈ లోటును భర్తీ చేయటం కష్టమని శ్రీ సి. రాజగోపాలాచారి పంత్‌కు జోహార్లర్పిస్తూ అన్నారు.

పండిత పంత్ మనను వదలి వెళ్లినారు మనకెన్నో ఆశలున్నాయి. కాని ఆయనలోని నిజాయితీ అనుభవం, ధీరత్వం సాధించుకోడంమాటలు కాదు అని కూడా ఆయన పేర్కొన్నారు.

అజయఘోష్ శ్రద్ధాంజలి

"విషాదకరమైన పండిత్ పంత్ మృత్యు వార్త అశనిపాతంగా వచ్చి సమస్త దేశాన్ని విచారమయం చేసింది. దేశ స్వాతంత్ర్యమునకు జీవితాన్ని అంకితంచేసిన యీ భారత పుత్రరత్నం మరణానికి అన్నివర్గాలకు చెందిన ప్రజలు విచారిస్తున్నారు. దేశ రాజకీయాలందుఆయనలేని లోటు తీరనిది" అని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ ఘోష్ సంతాపం వెలిబుచ్చారు.

హైద్రాబాద్‌లో సంతాప సభలు

స్వర్గీయ గోవింద వల్లభ పంత్‌కు ఆంధ్ర ప్రదేశ్ రాజధానీ ప్రజలు తమ భక్త్యంజలులు సమర్పిస్తూ పలుతావుల్లో సంతాప సభలు జరిపిన వార్తలు వస్తున్నాయి. వాటిని సంగ్రహంగాఇస్తున్నాం.

ఆంధ్రవిద్యాలయ (చిక్కడపల్లి) విద్యార్థులు, ఉపాధ్యాయులు నేటి ఉదయం ప్రార్థనాసమయమున శ్రీ పంత్‌జీ మరణమునకువిచారాన్ని ప్రకటిస్తూఒకసంతాపతీర్మానంచేశారు. ఆతర్వాత అందరూ 2నిమిషాలపాటు మౌనమువ్రత వహించారు. సంతాప సూచనగా పాఠశాల మూసివేయబడింది.

హైద్రాబాద్ కేంద్రసహకారసంఘ అధ్యక్షులు శ్రీ మాధవరావు అన్వారీ కేంద్రమంత్రి శ్రీ జి.బి. పంత్ మృతికి సంతాపం తెలుపుతూ చేసిన ఒక ప్రకటనలో పండిత్‌జీ కాంగ్రెస్ సంస్థలో పటిష్ఠతను సాధించడానికి కృషిచేసిన వ్యక్తియని యీసమయంలో ఆయన మరణం దేశానికే పెద్దనష్టమని పేర్కొన్నారు.

కేంద్ర హోంమంత్రి పండిత జి. బి. పంత్ మృతికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సలహా సంఘ సభ్యులు సంతాపసభ జరిపి తమ సానుభూతిని ప్రకటించారు.

సహకార పారిశ్రామిక సంస్థలకు చెందినప్రతినిధులు సిబ్బందిజరిపినసంతాప సభలో కేంద్ర హోంమంత్రి మృతికి తమ విచారాన్ని వెల్లడిస్తూ ఒకతీర్మానం చేశారు.

సోషలిస్టుపార్టీకే ద్రకార్యాలయం "మాన్ క్రైండ్" "చౌకుంబా" పత్రికలు నిన్న కేంద్రమంత్రి మరణానికి సంతాపం తెలుపుటకు సానుభూతిసభ జరిపాయి. సభ జరిగినతర్వాత శ్రీ పంత్ మృతికి సంతాప సూచకంగా పార్టీ కార్యాలయం మూయబడింది.

గొప్ప పరిపాలనా ధురంధరుడు, అగ్రనాయకుడు, ప్రముఖరాజకీయవేత్త శ్రీ పంత్ తనువుచాలించటంతో దేశం ఒకనిధిని కోల్పోయిందని కస్తూరిబా ట్రస్టు ప్రాంతీయప్రతినిధి శ్రీమతి జ్ఞానకుమారి పాండా పేర్కొన్నారు. అంతేకాకుండా ఆయనమృతి వల్ల తమకుటుంబ శ్రేయోభిలాషిని పోగొట్టుకొన్నట్లు ఆమె అన్నారు.

పండిత్ పంత్ మృత్యువు వల్ల దేశం ఒక పరిపాలనాధ్యక్షుని గొప్ప పార్లమెంటేరియన్‌ను కోల్పోయిందని అఖిలభారత హింద్ మజ్దూర్ సభాధ్యక్షులు శ్రీ బి.ఎస్. మహదేవ్ సింగ్ అన్నారు. "ఆయన జీవితమంతా నిర్విరామంగా స్వాతంత్ర్య సమరములో గడిచింది. కాంగ్రెస్ యితర రాజకీయ విజాలు కూడ ఆయనను గొప్ప రాజకీయవేత్తగా గౌరవించేవి. నిజానికి వారు పేదలపాలిట పెన్నిధి".

విద్యానగర్‌లోని సెవెన్ స్టార్స్

(చివర పేజి చూడుడు)

మద్రాసు శాసనసభలో పంత్‌జీకి జోహార్లు

మద్రాసు, మార్చి 8

పండిత్ గోవిందవల్లభ పంత్ అస్తమయానికి సంతాపం తెలుపుతూ మద్రాసు రాష్ట్ర శాసనసభలో నేడు సంతాప తీర్మానం చేయబడింది. రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సభలో తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీపంత్‌ను కాంగ్రెసు నాయకునిగాను వ్యవహార దక్షునిగాను పేర్కొన్నారు. శ్రీపంత్ క్లిష్టసమస్యలు క్రమపద్ధతిలో పరిష్కారమయ్యేందుకు మార్గాలను వెతికే వారనడానికి పరాంబికుళం ప్రాజెక్టు నిర్వహణ సందర్భంలో యేర్పడ్డ వివాదాన్ని సర్దుబాటు చేయుటయే తార్కాణమన్నారు. భాషావ్యవహారంలో కేంద్ర హోం మంత్రిగా శ్రీపంత్ యిచ్చిన సలహా ప్రశంసనీయమైనదని శ్రీసుబ్రహ్మణ్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోని వర్గాలమధ్య ఐక్యత సాధించేందుకు సంస్థను పటిష్ఠపరిచేందుకు శ్రీ పంత్ కృషిచేశారని ఆయనఅన్నారు. శాసనసభలోని ప్రతిపక్షాలకు చెందిన నాయకులు కేంద్ర హోంమంత్రిమృతి పట్ల తమ సంతాపమును వెల్లడించారు. సభలో సభ్యులు తెలిపిన సంతాపంలో తానుకూడా పాలుపంచుకొంటున్నానని స్పీకర్ డా॥ యు. కృష్ణారావు చెబుతూ భారత స్వాతంత్ర్యనిర్మాతలలో శ్రీపంత్ ఒకరని అన్నారు దేశం స్వతంత్రమైన తర్వాత శ్రీపంత్ పరిపాలనా వ్యవహారాల నిర్వహణలో చూపిన శక్తి సామర్థ్యాలు ఉన్నత స్థాన మాక్రమించడానికి ఆయన నిజాయితీ చొరవ, కారణ భూతమయ్యాయన్నారు. అనంతరము సభ్యులు తీర్మానాన్ని ఆమోదించి రెండు నిమిషాలమౌనం పాటించారు.

ఆలూరు గ్రామం: అభినందనీయ కృషి

జడ్చెర్ల, మార్చి 8

ఆంధ్రప్రదేశ్ డిప్యూటి డెవలప్‌మెంట్ కమిషనర్ శ్రీ కె.బి లాల్, మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రాంచంద్రారెడ్డి జడ్చెర్ల సమితిలో నున్న ఆలూరు గ్రామమును ఫిబ్రవరి 27న దర్శించిరి.

ఈ గ్రామము మహబూబ్‌నగరం మొత్తం జిల్లాకులలో ఉత్తమమైనదిగా జిల్లా సెలక్షన్ కమిటి వారిచే నిర్ణయింపబడెను. గ్రామములో జరిగిన అభివృద్ధి కార్యకలాపాలను చూచి వారు సంతోషం వ్యక్తపరిచారు. శ్రీ వెంకట్రావు (సర్ పంచ్) యువకులను ప్రోత్సహించియీఉత్సాహాన్నిగోల్పోకుండ మొత్తం ఆంధ్రప్రదేశ్ లో ఆలూరు ఉత్తమ గ్రామముగా వచ్చునట్లు కృషి సల్పుటకు ఉద్యోగించారు. ఇదే జిల్లాకునుండి ఉత్తమ గ్రామము ఉత్తమ గ్రామసేవకుడుగా శ్రీ ఎ.వి. చంద్రశేఖర్ రెడ్డి ఎన్నికైనందులకు జిల్లాకు అధికారులను, సమితి అధ్యక్షులను అభినందించిరి.

దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానం

ఇండియా ప్రాతికూల్యంలో ఏమీ మార్పులేదని ప్రధాని నెహ్రూ ప్రకటన

లండన్, మార్చి 8

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న జాతి విద్వేష విధానంపట్ల తనకు మునుపెంత ప్రాతికూల్యం ఉందో నేడూ అంతే ఉందని నిన్న లండన్ చేరగానే విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ భారత ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

కామన్వెల్తులో దక్షిణాఫ్రికా రిపబ్లిక్ చేరడాన్ని గురించి ప్రధాని నెహ్రూ ఏమీ వ్యాఖ్యానించలేదు. ఈ విషయమై అభిప్రాయాన్ని వెలిబుచ్చడానికి ఆయన నిరాకరించారు.

దక్షిణాఫ్రికా జాతి విద్వేష విధానం మంచి ఇరుగు పొరుగు తనానికి సంబంధించినదేనని గతవారం దక్షిణాఫ్రికా ప్రధాని డా॥ వెర్వోర్డు ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ అయితే వాకు ఇటువంటి పొరుగు అంటే గిట్టదన్నారు. గత కొన్నేండ్లుగా దక్షిణాఫ్రికాలో రాజకీయ ఆర్థిక వాణిజ్య సంబంధాలు ఉంచుకోడానికి నిరాకరించడం ద్వారానే ఇండియా తన ప్రాతికూల్యం స్పష్టపరుస్తున్నదనీ యీ ఇండియా విధానం సరైనదేననీ భావిస్తున్నానని శ్రీ నెహ్రూ చెప్పాడు.

కాంగో వ్యవహారంపై కొన్ని ప్రశ్నలకు జవాబులిస్తూ అమెరికా యుద్ధనౌకలు అక్కడి అధికారుల సహాయార్థం కాంగోవైపు వెళ్తున్నాయని విన్నానని పూర్తి వివరాలు తెలియకుండా అభిప్రాయం వెల్లడించడం బాగుండదనీ అన్నారు. కాంగోలో ఐక్యరాజ్య సమితి అసమర్థంగా ఉందనీ కాంగోలో బెల్జియం అస్తిత్వం యింకా ఉన్నందుననే సమితి అసమర్థమౌతున్నదనీ శ్రీ నెహ్రూ మరో ప్రశ్నకు జవాబిచ్చారు. అఖిలఆఫ్రికా సైనిక వర్గాన్ని కాంగోలో ఏర్పరచాలన్న ఘనా అధ్యక్షుని ప్రతిపాదనపై ఆయన ఏమీ వ్యాఖ్యానించలేదు. రష్యా కోరికను గురించిన ప్రశ్నకు జవాబిస్తూ శ్రీ నెహ్రూ ఐక్యరాజ్యసమితి అంతరిక వ్యవస్థ మారాలని మునుపటినుండి ఇండియా అభిప్రాయం వెల్లడిస్తూనే ఉన్నదన్నారు.

ఇకేఫ్ 17వ సమావేశం: రాష్ట్రపతి ప్రారంభోపన్యాసం

అధ్యక్షుడుగా శ్రీ నిత్యానంద కనుంగో ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 8

ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక కమిషన్ 17వ మహాసభకు అధ్యక్షుడుగా భారత వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానంద కనుంగో నేడు ఎన్నుకోబడ్డారు.

ఇకేఫ్ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది, రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు.

శ్రీ కనుంగో పేరును బర్మా ప్రతిపాదించగా పాకిస్తాన్ బలపరిచింది

విజ్ఞాన భవన్‌లో నేడు ఇకేఫ్ సమావేశం మొదలైంది ఇది ఇండియాలో జరగడం మూడోసారి.

ఇకేఫ్ ప్రాంతంలోని దేశాల ప్రజల జీవన స్థాయి అభివృద్ధి నిమిత్తం భారత దేశం సంపూర్ణ సహకారం అందిస్తుగలదని తన ప్రారంభోపన్యాసంలో రాష్ట్రపతి డా॥ ప్రసాద్ పేర్కొన్నారు. కాంబోడియాలో మేకాంగ్ నదీ లోయ ప్రాంతంలో ఒక బారేజి నిర్మించి అక్కడి ప్రజలకు వరద బాధ లేకుండా చేసేయు. ఎన్. కార్యక్రమంలో వివిధ పరిశీలనలుచేసి నివేదిక తయారుచేయబడాల్సి ఉందనీ అందుకై ఇండియా 12.5 లక్ష లిచ్చిందనీ రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. అంతర్జాతీయ సహకారంతో మేకాంగ్ నది ప్రాజెక్టుకై జరుగుతున్న కృషికి 11 దేశాలు, వివిధ అమెరికన్ సంస్థలు యిప్పటికి మొత్తం 9 మిలియన్ డాలర్లను సమకూర్చి పెట్టాయి. ఈ ప్రాజెక్టువల్ల లావోస్, థాయిలాండ్, కాంబోడియా, దక్షిణ వియత్నాంలకు లాభం ఉండగలదు

ఇకే

16 వ సంయుక్త వారం
ఎన్. ఎ. టి. వారి
సీతారాము కళ్యాణమ్
(తెలుగు)
కమల్ - హైదరాబాద్
రాజేశ్వర్ - సికింద్రాబాద్
ఆటలు: 6-45, 9-30 గం॥
8 వ వారం!
విజయ-హన్మకొండ.
4 వ వారం:
అశోక్ - నిజామాబాద్
—ఈస్టుఇండియా విడుదల.
(Trupix)

4 వ సంయుక్త వారం
పి. ఎస్. వి. పిక్చర్స్:
విప్లవ వీరుడు
(తెలుగు)
తా: అంజలీదేవి, జెమినిగణేశన్, కమలాలక్ష్మణ్, వీరప్ప, ఎమ్. ఎన్. రాజం.
సాగర్ మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-00 & 9-30 గం॥
శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్
— ఈస్టు ఇండియా విడుదల.
(Trupix).

నేడు
సా॥ 2-30 గంటలకు
మ్యాటినీ.
రాజపుత్రి రహస్యం
ఎం. జి. రామచంద్రన్, అంజలి.
కమల్
బాదర్ ఘాట్, హైదరాబాద్.

11 వ సంయుక్త వారము!
ప్రభాత్స్:
ఏక్ ఫూల్ - చార్ కాంటే
సంగీతం: శంకర్ జైకిషన్.
సునిల్ దత్, వహీదా రెహమాన్, జానీవాకర్, డేవిడ్, ధుమల్.
లిబర్టీ ప్రకాష్
బషీర్ బాగ్ మంగల్ హాట్
ఆటలు: 6-30 9-30.
—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.
(Nima)

ఇంపైన 4 వ సంయుక్త వారము
చిత్రనిర్మాణములో నూతనపంథాలో తయారుచేయబడిన ఉత్తమ చిత్రము.
రాజ్ కపూర్స్:
జిస్ దేశ్ మే గంగా బహతీ హై
సంగీతం: శంకర్ జైకిషన్.
దిల్ షాద్ - హైదరాబాదు. & మినర్వా - సికింద్రాబాదు.
3 ఆటలు: 2-00, 5-45, 9-30 2 ఆటలు: 6-15, 9-45
మరియు
ప్రకాష్ - గుల్బర్గా దీపక్ లాతూర్. లిబర్టీ - నాందేడ్.
కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.
డిస్ట్రిబ్యూటర్స్:- దిల్ షాద్ ప్రయివేట్ లిమిటెడ్

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్న అసమాన గాథ.
కడుపుబ్బ నవ్వించు హాస్యరస చిత్రము.
క్రిష్ణ చిత్రా వారి:
బావ మరదళ్లు
తా: కృష్ణకుమారి. సి.ఎస్. ఆర్, సూర్యకాంతం, నాగభూషణం, మాలిని.
సంగీతం: పెండ్యాల.
నిర్మాణం, దర్శకత్వం: పద్మనాభరావు.
రాహత్ చిత్రా లక్ష్మి
ముషీరాబాద్ సికింద్రాబాద్ వరంగల్
ఆటలు: 6-00, మరియు 9-30.
(Trupix) సుందర్ పిక్చర్స్ విడుదల.



హైదరాబాదు-ఎ

శుక్రవారం, మార్చి 10

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని: కమలా దండకం, లక్ష్మీస్తోత్రం, 7-00 తె-వా. 7-15 కర్నాటక రంగం రంగాచారి, 7-40 గాంధీ కథ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

11-00 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండిరిలే), 1-00 స్త్రీలకు (హిందీ), 1-30 సి.ఎస్. రామలింగం సితార్, శుద్ధసారంగ్, 1-50 తె-వా, 2-00 శైలజా మహాబలేశ్వర్ కర్: ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఖ్వాజా మొహిద్దీన్ అజ్మీర్ ఉర్స్ ఉత్సవ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గాంధీ కథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మదరాసునుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 మమకారం నాటిక రచన: ఎం. వెంకటకృష్ణశర్మ. 9-45 ఆంగ్లములో చర్చ, 10-05 శైలజామహాబలేశ్వర్ కర్: ఖయాల్ తైతై వంతి, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

హయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

11-00 హైదరాబాద్ ఎ వలె, 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 1-30 హైదరాబాదు ఎ వలె, 2 10 వీణ: నిలయ విద్వాంసుడు ఘనరాగ శాళం, 2-20 కర్నాటకం రంగాచారి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము గ్రామలక్ష్మి స్త్రీలకు కట్నం నాటిక పెళ్ళి పాటలు ఊరిబావి ముచ్చటలు రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? చాయంగల విన్నపాలు, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 భక్తి మకరంద్, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 హైదరాబాదు వలె, 7-45 గాంధీ కథ, 8-00 ఆం.వా, 8-15 హిం.వా, 8-30 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

11-00 మాధ్యమిక పాఠశాలలకు. 11-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1 00 కె లక్ష్మీనారాయణ శాస్త్రి: వయొలిన్, 1-30 లలిత సంగీతం, 1 50 తె-వా 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 కర్ణాటక సంగీతకచేరి (మద్రాసునుండి రిలే), 9-00 ఆం.వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయం, 9-30 మమకారం నాటిక (హైదరాబాదునుండి రిలే). 9-45 కె లక్ష్మీనారాయణ శాస్త్రి: వయొలిన్, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

ఇందారం పంచాయతీ కమిటి

చెన్నూరు, మార్చి 8

ఆదిలాబాదు జిల్లా చెన్నూరు తాలూకా ఇందారం గ్రామ పంచాయతీ కమిటికి ప్రెసిడెంటుగా శ్రీ కోటయ్య, వైస్ ప్రెసిడెంటుగా శ్రీ చొక్కారావు ఎన్నికయినారు. (ఒ.వి)

'మేము నిరాధారులం, ఏకాకులం అయ్యాము'

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ దుఃఖావిల ప్రకటన

లండన్, మార్చి 8

భారతదేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ గోవింద్ వల్లభ్ పంత్ మృతి చెందిన వార్తవిని గతరాత్రి ఇచట ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీక్రింది విధంగా ప్రకటించారు:

"గత రెండువారాలనుండి యేది సంభవించగలదని మేము భయపడుచుంటిమో అది సంభవించింది. ఆయన బ్రతికవచ్చుననే ఆశ అడుగంటింది మేము నిరాధారులము, ఏకాకులము అయ్యాము. ప్రియస్నేహితుడు, సహచరుడు, మాస్వాతంత్ర్యపోరాటదినాలలో మాప్రజలకు గొప్పసైన్యాధ్యక్షుడుగాపనిచేసినవాడు, స్వాతంత్ర్యం వచ్చినతరువాత సారథ్యంవహించిన వాడు, సలహాదారులందు ధీశాలి, సాధుస్వభావంకలవాడు అయి సాయితరులందు ద్వేషభావంలేకుండ గట్టి ఉద్దేశంతో పనిచేయువాడు, అట్టివానిలోటు మేమెట్లు తీర్చుకోగలం. అతని వంటి వ్యక్తిని ఎప్పుడు వెతుక్కొనగలం. ఆయన పార్లమెంట్‌లో ఘనతకెక్కారు. కానిఅంతకన్నా జీవితంలో ఆయనసిద్ధిచెందారు మాతృభూమిని భక్తితో ప్రేమించి తత్సంతతి క్షేమపురోగమనం కాంక్షించారు. మేము అతనికి మాశ్రద్ధాంజలినర్పించి ఆయన తన మేధను, శక్తిని, బలమును శారీరక యిబ్బందులను, అశక్తతలను లెక్కించక యేవుద్దేశానికై భారపోశాడో అట్టివుద్దేశాన్ని పరిపూర్తి చేయుటకు దీక్షవహిస్తున్నాం. అవస్మారంకలిగిన చివరిఘడియవరకు దేశసేవకై ఆయన శక్తులనుధారపోశాడు మాకుగూడ అట్టి సేవనే అంత్యదశవరకు ప్రసాదించాలని కోరుచున్నాము."

(నెహ్రూ శ్రద్ధాంజలిని క్లుప్తంగా నిన్ననే ఇచ్చాం. ఆయనప్రకటన వివరాలు ఇప్పుడిస్తున్నాం.)

కాంగోపరిష్కారానికి ఘనాఅధ్యక్షుని సూచనలు

న్యూయార్క్, మార్చి 8

ముఖ్యంగా ఆఫ్రికారాజ్యాలతో కూడినపటిష్ఠమైన కొత్తసైనికవర్గాన్ని కాంగోలో ఏర్పాటుచేయాలని ఘనా అధ్యక్షుడు డా॥క్వమేన్ క్రుమా నిన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో కోరారు.

కాంగోలో శాంతిభద్రతల సంరక్షణనుగురించి సరిహద్దు సమైక్యతల్ని గురించి యీకొత్త సైనికవర్గమే సర్వబాధ్యతలు గైకొనాలని కూడా ఘనా అధ్యక్షుడు కోరాడు. కాంగోలో అన్నివిమానాశ్రయాలు, సముద్రపు రేవులు సమితి అధీనంలోకి తేవాలని ఆయన సూచించాడు. ఇతర దేశాలనుండి పరికరాలు, ఆయుధాలు సరఫరాకావడంకూడా నిరోధించబడాలన్నాడు.

కాంగోనుండి ప్రస్తుతానికి అన్ని దేశాల రాయబారులని వాపసు పిలిపించాలనీ కాంగో సేనలన్నీ నిరాయుధం కాబడి రాజకీయాల్లో పాల్గొనుండా చేయాలనికూడా డా॥క్వమేన్ క్రుమా సూచించాడు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డా॥ క్రుమా ప్రసంగానంతరం వాయిదాపడింది.

పంత్ మృతికి అమెరికాలో సంతాపం

న్యూయార్క్, మార్చి 8

పండిత జి. బి. పంత్ మరణవార్తను యిక్కడ వుంటున్న భారతీయులువిని పూర్తి విచారంలో మునిగిపోయారు. అమెరికా దేశస్థులలో చాలమందికి ఆయనసుగురించి యెక్కువగా తెలియదు. అమెరికన్ అధికార్లకు అనధికార్లకు ఆయనకు (శ్రీపంత్) దేశంలో అత్యున్నత గౌరవమున్నదని తెలుసు. వారుయీవార్తవిని తమసంతాపాన్ని ప్రకటించారు

భారతప్రభుత్వహోంమంత్రిపండిత పంత్ అస్తమయానికి సంతాపసూచకంగా నిన్న కరాచీలోని భారత హైకమీషనర్ కార్యాలయం మూసివేయబడింది.

భారత త్రివర్ణపతాకను, హైకమీషనర్ నివాసంపై యెగిరేజండాను సగంవరకు దించటం జరిగింది.

పద్మపరిశ్రమ ఆవసరాలు

ప్రత్తిపంటను అభివృద్ధిచేయాలని శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, మార్చి 8

మనదేశపు పద్మపరిశ్రమను అవసరమురకుగాను దేశంలో ప్రత్తిపంటను అభివృద్ధి చేయవలసిన ఆవశ్యకత చాలవుందని ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీజి. కోటయ్య తెలుపుతున్నారు.

దేశ విభజనవల్ల ప్రతి సంవత్సరము సుమారు 40 లక్షల బేళ్ళు ప్రత్తిపండే భూభాగం పాకిస్తాన్‌లోకి వెళ్ళిపోయిందనీ ఈ కారణంవల్ల దేశీయ అవసరాలకు కావలసిన ప్రత్తిని ఇతర దేశములనుండి దిగుమతిచేసుకోవలసి వస్తున్నదనీ శ్రీకోటయ్య అన్నారు.

ఈనాటికి కూడా దేశీయ అవసరాలకు కావలసిన సూపర్ ఫైన్ ప్రత్తిని విదేశములనుండి దిగుమతిచేసుకొనక తప్పటలేదు. ఈ కారణంవల్ల విదేశీ మారక ద్రవ్యాన్ని మనం కొంతవరకు కోల్పోవలసి వస్తోంది. దేశీయ అవసరాలకు కావలసిన మేలురకం ప్రత్తి కొరకు విదేశాలమీద ఆధారపడి మన మారక ద్రవ్యాన్ని పోగొట్టుకొనుట అర్థరహితమైన విషయం కాబట్టి దేశములో ప్రత్తిపంటను అభివృద్ధిచేయాలని ఆయన కోరారు.

శ్రీకోటయ్య ఇందుకై యీదిగువ సూచనలు చేస్తున్నారు:

1. దేశంలో ఏప్రాంతంలోఏవాతావరణంలో ఏరకం ప్రత్తి పండుతుందో సర్వేచేయించాలి.

2 ప్రత్తిపండించే రైతులకు సబ్సిడీ యిచ్చి ప్రోత్సహించాలి.

3 ప్రత్తిపండించే రైతులకు కావలసిన ధనం వడ్డీలేని దీర్ఘకాలపులప్పుగా యివ్వాలి.

4 వారికి కావలసిన ఎరువులు సకాలంలో సక్రమమైన ధరలకు అందునట్లు చేయాలి.

5. విదేశాలలో పండించుచున్న పొడుగు పింజ ప్రత్తి భారతదేశంలో ఏప్రాంతంలో పండుతుందో పరిశీలన జరిపి అమాదిరి గింజలుతెచ్చి రైతులకు పంచితంగా యివ్వాలి.

6. సూపర్ ఫైన్ ప్రత్తిగింజలు తెప్పించి ఆరకం ప్రత్తి మన దేశంలో ఏప్రాంతంలో పండుతుందో ఆప్రాంతపు రైతులకు యివ్వాలి.

7. ప్రత్తిపంటకు అనుకూలమైన ప్రదేశములలో ప్రత్తి పరిశోధనా కేంద్రములు నెలకొల్పి రైతులకు కావలసిన సలహాలు యిస్తూవుండాలి.

8. రష్యాలో యిప్పటివల్ల స్వభావ సిద్ధముగా రంగుగల ప్రత్తిని, రెండు మూడురంగులలో ఉత్పత్తిచేస్తున్నారు. ఆ గింజలను తెప్పించి రైతులకు సరఫరాచేసి రంగుప్రత్తిని వుత్పత్తిచేసినట్లయితే పద్మముల యొక్క రంగు పోతూవుందనే ఫిర్యాదురాకుండావుంటుంది.

దయాళ్‌ను ఉపసంహరించక తప్పదట

కాంగో మంత్రి మండలి తీర్మానము

లియోపాల్డువిల్లి, మార్చి 8

మటాడి బనానాలను ఐక్యరాజ్యసమితి సేనలు తిరిగి స్వాధీన పరచుకోడానికి ఉద్యుక్తమౌతున్నాయి. ఈ ప్రదేశాల్లో కాంగో సేనలుసమితి సేనల్ని నిరాయుధం చేసిఉన్నాయి.

అయితే యీపార్శ్వంతాల్లో తిరిగి సమితి తన ప్రాధాన్యాన్ని చిక్కబట్టుకోవాలంటే తప్పనిసరిగా సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను ఉపసంహరించుకోవలసిందే అని కోరుతూ నిన్న కాంగో మంత్రివర్గం ఒక తీర్మానంచేసింది. ఆ తీర్మానం సమితి అధికారులకు అందచేయబడుతున్నది

శ్రీదయాళ్ స్థానే నిష్పాక్షికుడు నిజాయితీ పరుడైన వ్యక్తిని నియమించాలని ఆతీర్మానంలో ఉంది.

కాంగోలో సమితి విమానాల రాకపోకలపై కంట్రోలు అధికారం కాంగో ప్రభుత్వానికే ఉండాలని కూడా కాంగో మంత్రిమండలి మరోతీర్మానం చేసింది.

అమెరికా-చైనా రాయబారుల చర్చలు

వార్సాలో గంటన్నర సేపు మంతనాలు

వార్సా, మార్చి 8

అమెరికా, కమ్యూనిస్టు చైనాల రాయబారులు జాకబ్ బీం, వాంగ్ పింగ్ నాన్‌లు నిన్నసాయంత్రము యిక్కడ కలిసి గంటన్నర సేపుచర్చలు జరిపారు. వీరు తిరిగి ఏప్రిల్ 18 న కలుసుకోడానికి నిర్ణయించుకున్నారు.

ఈసమావేశములో చర్చించినఅంశాలు ఏమిటో తెలియరాలేదు

అమెరికాలో కెన్నెడీ అధికారం లోకివచ్చిన తర్వాత చైనా రాయబారితో చర్చలు జరుపడము ఇదే ప్రథమం.

సైగాన్‌వద్ద దొరికిన "ఐరావతం"

సైగాన్, మార్చి 8

సైగాన్‌కు సమీపములోని అడవిలో ఒక తెల్లగున్న యేనుగు పట్టుబడిందని యిక్కడకు వార్తలందాయి. అడవిలో 50 యేనుగులు గుమికూడి వుండగా అందులో వున్న యీ తెల్ల యేనుగు పిల్లను కొండజాతికి చెందిన వ్యక్తులు గుర్తించి అపూర్వ కానుకగా దానిని పొందకలుగటము ఒక విశేషము. ఈ యేనుగు చర్మము తెల్లగా వుండటమేకాక తేనెకళ్ళు కలిగి వున్నది. ముందువైపు కాళ్ళకు 5 వేళ్ళు వెనుక వాటికి 4 వేళ్ళు వున్నవి.

ఈ యేనుగ దైవకృపవల్ల దొరికిందని భావిస్తూ దీనిని తమ రిపబ్లిక్ అధ్యక్షునికి బహూకరించాలని వారి నిర్ణయమట.

ప్రపంచ బ్యాంకు ఋణాలు

ఇండియా-పాకిస్తాన్లకు హెచ్చు మొత్తాలు

వాషింగ్టన్, మార్చి 8

ప్రపంచ బ్యాంకు గత 14 నెలల్లో ప్రపంచ మంతటా ఇచ్చిన ఋణాల మొత్తంలో సగానికి పైగా ఇండియా-పాకిస్తాన్లకే ముట్టినవి.

ఇండియా రైల్వేల అభివృద్ధికి ఇచ్చిన ఋణమూ, ఇండియాలో డెవలప్‌మెంటు బ్యాంకుకు ఇచ్చిన ఋణమూ, పాకిస్తాన్‌కు సింధులోయ అభివృద్ధి పథకం నిమిత్తం ఇచ్చిన ఋణమూ కలిసి దానిమొత్తం ఋణాలలో సగానికి పైగా ఉన్నవి

1960 జనవరి 1 నుంచి 1961 జనవరి 31 వరకు ప్రపంచ బ్యాంకు నిర్వహించిన ముఖ్య కార్యకలాపాల నివేదికలో ఈ సంగతి వెల్లడించ బడింది ఈ కాలంలో ప్రపంచ బ్యాంకు 11 దేశాలలో వివిధ పథకాలకు 3,214 లక్షల డాలర్ల మొత్తానికి అప్పులు మంజూరు చేసింది. ఇందులో 1,809 లక్షలు ఇండియా-పాకిస్తాన్‌లకు ఋణాలుగా ఇవ్వబడింది. ఇంకా బ్రాజిల్, కొలంబియా, ఎల్‌సాల్వడార్, ఇజ్రేల్, జపాన్ (రెండు ఋణాలు), మెక్సికో (రెండుఋణాలు) నార్వే, పెనామా, పెరూలకుప్రపంచ బ్యాంకు ఋణాలు ఈ 19 నెలల్లో లభించినవి.

ఇండియాకు ఇచ్చినరెండు ఋణాలలో పెద్దది 7 కోట్ల డాలర్లు. దీనికి 20 ఏళ్ళలో తీర్చాలి. వడ్డీ రేటు అయిదుముప్పావు శాతం. జూలై 29న ఇది ఇవ్వబడింది. ఇండియా రైల్వేల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఋణాలపరంగా భారతదేశానికి లభించింది 3.260 లక్షల డాలర్లు. ఇట్లా ఒకే కార్యానికి ఇంత మొత్తం ఇచ్చింది ఒక్క భారతదేశానికే.

ఇండియా రెండవ ప్రణాళికచివరి సంవత్సరంలో రైల్వేల అభివృద్ధి విషయంలో దేశ మారక ద్రవ్య అవసరాలు చాల వరకు తీరటానికి తోడ్పడుతుంది.

ఇండియాకు లభించిన రెండవ ఋణం 2 కోట్ల డాలర్లు. దీన్ని పదేళ్లలో తీర్చాలి.

అక్టోబరు 28న ఇది ఇవ్వబడింది. ఇండియా ఇండస్ట్రియల్ క్రెడిట్ అండ్ ఇన్వెస్టుమెంటు కార్పొరేషన్ లిమిటెడ్‌కి రెండేళ్లకు కావలసినవిదేశీ మారక ద్రవ్య అవసరాలకుఉపయోగపడుతుంది. ప్రయివేటు యాజమాన్యం క్రింద పనిచేసే ఈ అభివృద్ధి పెట్టుబడి సంస్థను 1955లో ఏర్పాటు చేశారు ఇండియాలోప్రయివేటుపరిశ్రమఅభివృద్ధికి తోడ్పడటం దీనిలక్ష్యం.

రెండవ ప్రణాళిక క్రింద సాధించిన పారిశ్రామిక అభివృద్ధి త్వరితగతిని విస్తరిల్లుతూ ఉండటానికి తోడ్పడుతూ మూడవ ప్రణాళికలో ఉత్పత్తి లక్ష్యాల సాధనకు, ఉద్యోగ కల్పనకు దోహద మివ్వటం ఈ 2 కోట్లడాలర్ల ఋణం ఉద్దేశ్యం.

ప్రపంచ బ్యాంకు పాకిస్తాన్ 8 ఏళ్ళలో తీర్చవలసిన 9 కోట్ల డాలర్ల ఋణాన్ని ఆదేశానికి ఇచ్చింది. సెప్టెంబరు 19న ఇచ్చిన ఈ ఋణం సింధులోయ అభివృద్ధి నిధికి ఇవ్వబడింది. సింధుజలాల ఒప్పందంలో చెప్పబడిన ఇర్రిగేషన్, ఎలెక్ట్రిసిటీ పథకాల నిర్వహణకు ఇదిఉపయోగపడుతుంది.

రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ

కొన్ని ప్రదేశాల్లోని సంఖ్యా వివరాలు

హైదరాబాద్, మార్చి 8

దేశమంతటా ఫిబ్రవరి నెలలో జనాభా లెక్కల సేకరణ జరిగింది. బహుశా ఫలితాలు ఈ నెలాఖరుకు ప్రకటించ బడవచ్చు. ఈలోగా జనాభా లెక్కల సేకరణ సంఖ్యలను మా విలేఖరులు ఆయా స్థలాలనుండి పంపుతున్నారు. వాటిని యీ దిగువ ఇస్తున్నాం:

మహబూబ్ నగర్ జిల్లా

మహబూబ్ నగర్ జిల్లా జనాభా లెక్కలు మార్చి 6 వ తేదీతో ముగిసినవి. సేకరించబడిన లెక్కలను బట్టి జిల్లా జనాభా 15,91,689 ఉన్నట్లు తేలింది. ఇందు 7,94,054 గురు పురుషులు; 7,96,635 గురు స్త్రీలు ఉన్నారు. పురుషులందు అక్షరాస్యులు 1,69,848 మంది కాగా స్త్రీలలో అక్షరాస్యుల సంఖ్య 42,040 మాత్రమే ఉంది. ఈ జిల్లాకు చెందిన గద్వాల తాలూకాలో అన్ని తాలూకాలకన్న తక్కువ అంటే 1800 స్త్రీలు అక్షరాస్యులని లెక్కలవల్ల విదితమైంది. మహబూబ్ నగర్ పురపాలక సంఘ హద్దులందు 4893 గురు స్త్రీలు అక్షరాస్యులు. పురుషులందు అల్ప అక్షరాస్యులు కూడ గద్వాలలోనే యున్నారు. వీరి సంఖ్య 7,129 మాత్రమే. జిల్లా తాలూకాలన్నిటిలో కల్వకుర్తి అధిక పురుష అక్షరాస్యులను కలిగివుంది. వీరి సంఖ్య 18,898.

1951 జనాభా లెక్కల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలో 14,37,879 మంది వుండగా 1961 లెక్కల ప్రకారం జిల్లా యందలి 12 తాలూకాలలో 15,90,686 గురు ఉన్నట్లు తేలింది. అంటే యీ పదేండ్లలో 1,59,812 గురు హెచ్చినారన్నమాట.

కరీంనగర్ జిల్లా

గత పదేండ్లలో కరీంనగర్ జిల్లా జనసంఖ్యలో 13.46 శాతము పెరిగింది. 1951 జనాభా లెక్కల ప్రకారం యీ జిల్లా జనసంఖ్య 14,28,168 మాత్రమే ఉండింది. కాని యిపుడు యీ సంఖ్య 16,20,417 కు పెరిగిందని 1961 లెక్కలు ఋజువు పరచాయి. అనగా జనసంఖ్యలో యీ పదేండ్లలో 1,92,249 గురు హెచ్చారు, 1951 నుండి అక్షరాస్యులసంఖ్యలో 1,25,782 మంది హెచ్చారు. ప్రస్తుతం అక్షరాస్యుల సంఖ్య 2,03,331.

మహబూబాబాద్, నర్సంపేట, ములుగు తాలూకాలు

మహబూబాబాద్, నర్సంపేట, ములుగు తాలూకాల జనసంఖ్య వివరాలు యీక్రింది విధంగా నున్నవి:

మహబూబాబాద్ తాలూకా:- పూర్తి జనాభా: 2,74,217 పురుషులు: 1,40,195 స్త్రీలు:- 1,34 022 పురుషులందు అక్షరాస్యులు: 26,993 స్త్రీలలో అక్షరాస్యులు: 7,432

నర్సంపేట తాలూకా:- పూర్తి జనాభా: 1,47,178 పురుషులు: 75,428 స్త్రీలు: 71,750 పురుషులందు అక్షరాస్యులు 11,590 స్త్రీలలో అక్షరాస్యులు 2 325.

ములుగు తాలుకాలో జనాభా వివరాలిలా వున్నాయి.

ఆదివాసులు 93,405, పురుషులు 47,773, స్త్రీలు 45,632 మంది వున్నారు. వారిలో అక్షరజ్ఞానము కలిగిన మొగవారు 9,137, స్త్రీలు 2 10 మంది అని జనాభా లెక్కలో తేలింది.

కర్నూలు పట్టణం

1961 సెన్సస్ సేకరించిన జనాభా లెక్కల ప్రకారం కర్నూలు పట్టణంలో పురుషులు 51998 మంది; స్త్రీలు 49851 మంది వున్నారు. అందులో విద్యావంతులు 26357 (పురుషులు) 14003 (స్త్రీలు) మొత్తం, 40660 మంది కలరు.

కర్నూలు పట్టణ జనాభా 100,849 మంది కలరు, 1951 లో 61,000 మంది

మా కర్నూలు విలేఖరి జనాభా సేకరణను గురించి క్రింది విధంగా వ్రాస్తూన్నారు:

కర్నూలు పట్టణంలో జనాభా సేకరణను చాలమంది స్త్రీలే సేకరించడమువల్ల పూర్తిగా సేకరించలేకపోయారు. జనాభా లక్షకంటె ఎక్కువగానే వుంటుంది. ప్రజలు కూడా జనాభా సేకరణలో సహకరించలేదు.

జాతీయ సైక్లింగ్ ఛాంపియన్ షిప్

ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రకటన

హైదరాబాదు, మార్చి 8

కలకత్తాలో యీ నెల 15 న ప్రారంభం కానున్న 16 వ జాతీయ సైకిలింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ సైకిలింగ్ జట్టు పాల్గొంటుందని నిన్న యిక్కడ వెల్లడైనది. ఈ జట్టు యీనెల 11 న కలకత్తా వెళ్ళుతున్నది. కె. ఎస్. దయానంద్, (కెప్టెన్) వి. రామ్ గోపాల్ రెడ్డి, కె. దశరథరావు, యం. నారాయణరావు, పి. బాబూరావు మహమూద్ డిన్ అహ్మద్, కె. క్రిష్ణలాల్, డి. సత్యనారాయణ, మహ్మద్ తాహెర్‌లు యీ జట్టులో వుంటారు. శ్రీ రఫీక్ అహ్మద్ జట్టు మేనేజరు హోదాలో కలకత్తా వెళ్ళుతారు. రాష్ట్ర సైక్లింగ్ సంఘ కార్యదర్శి శ్రీ కె. రామస్వామి కలకత్తాలో జరిగే పోటీలకు హాజరవుతారు.

శ్రీ దయాళ్: అమెరికా పత్రికలు

న్యాయం జరుగలేదని రాయబారి ఛాగ్లా ప్రకటన

వాషింగ్టన్, మార్చి 8

కాంగోలోని సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర్ దయాళ్ పట్ల అమెరికా పత్రికలు న్యాయ పూర్వకంగా ప్రవర్తించలేదని ఆయన కార్యకలాపాలకు కృషికి అమెరికన్ పత్రికలు న్యాయం చేకూర్చలేదనీ భారత రాయబారి శ్రీ ఎం సి. ఛాగ్లా అన్నారు.

ఒక విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ శ్రీ ఛాగ్లా శ్రీ దయాళ్ ఒక ఉత్తమ తరగతి సివిల్ అధికారి అనీ ఎవరి మెప్పు లేకుండా ఆయన తన పని తాను నిర్వహిస్తున్నారనీ అన్నారు శ్రీ దయాళ్‌ను దాగ్ హామర్జెల్డు పూర్తిగా బలపరుస్తున్నారనీ దాగ్‌కు ఆయన విశ్వాస పాత్రంగానే లేకుంటే ఆయనను ఆ పదవిలో ఉంచబోమని కూడా ఛాగ్లా అన్నారు.

లావోస్ విషయం ప్రస్తావించి శ్రీ ఛాగ్లా కమ్యూనిస్టు అధీన ప్రాంతంగా, అమెరికా అనుకూల ప్రాంతంగా లావోస్ విభజిం పబడినట్లు కావడం మంచిదికాదన్నారు. చైనా ఇంతవరకూ లావోస్ యుద్ధరంగంలో దిగలేదనే భావిస్తున్నాననీ కాని ఆగ్నేయాసియాలో చైనా యుద్ధరంగంలో దిగడం చాల ప్రమాదకరమనీ యీ రంగం ఇండియాకు చాల సమీపంలో ఉన్నందుననే ఇండియాలో యుద్ధజ్వాలలు వ్యాప్తి కారాదని కోరుతున్నదనీ కూడా శ్రీ ఛాగ్లా వివరించారు. ఇండియా, పోలెండు, కెనడాలుగల అంతర్జాతీయ లావోస్ కమిషన్‌ను తక్షణమే పని ప్రారంభించాలని కోరాలని కూడా ఆయన కోరారు. ఈ కమిషన్ ముందు యుద్ధవిరమణను సాధించగలదన్నారు.

నగర వార్త

ఉర్దు పుస్తకాలు స్వాధీనం

పాకిస్తాన్ జాతీయుడు కైసి రాంపూరి రచియించిన ఉర్దు గ్రంథం "జే అబ్రు" ప్రతులన్నిటిని స్వాధీన పరచుకున్నట్లు ఢిల్లీ పరిపాలిత ప్రభుత్వం ప్రకటించింది. ఈ గ్రంథాన్ని ఇక్బాల్ పుస్తకశాల, వల్లి మరన్, ఢిల్లీ వారు అలా ప్రెస్‌లో ప్రచురించారు. యా ఇస్లామ్ అనే మరొక పాకిస్తానీయుడు రచియించిన 'ఫిరంగన్' అనే గ్రంథ ఉర్దూ ప్రతును అంజుమాన్ ఇషాత్ ఇస్లామ్, కలమ్ దాన్‌పుర, శ్రీ నగర్ వారు ఢిల్లీ నౌమాని ప్రెస్ లో ప్రచురించిన, "హజ్రత్ ఇసా అల్లే అస్లామ్ వౌర్ ఇసాయత్," అనే ఉర్దు గ్రంథ ప్రతులను కూడా స్వాధీన పరుచుకున్నట్లు ప్రకటనలు జారీచేయటం జరిగింది. ఫిరంగన్ ఢిల్లీలో మహబూబ్-ఉల్-ముతాబా ప్రెస్‌లో న్యూజాజ్ ఆఫీసు వారు ప్రచురించారు.

సంతాప సభ

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయములో శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి పరమపదించిన సందర్భమున సంతాప సభ జరిగినది సభకు డా. బి. రామరాజు అధ్యక్షత వహించిరి శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి నిగురించి శ్రీ సి. నారాయణ రెడ్డి శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గురించి శ్రీ పోతుకూచి సాంబశివరావు మాట్లాడిరి.

అమెరికన్ బాలలకు ఏనుగు గున్న బహూకరణ

మైసూర్ గవర్నర్ చే

బెంగుళూరు, మార్చి 8

మైసూరు గవర్నర్ శ్రీ జయచామరాజేంద్ర ఒడయర్ బాల్టిమోర్ (మేరీలాండ్) బాలలకు ఒక ఏనుగ గున్నను బహుమానముగా పంపారు ఇటీవల ఆయన అమెరికా వెళ్ళినప్పుడు ఆ పిల్లలకు ఏనుగు గున్నను పంపుతానని చెప్పివచ్చారు.

ఈ గున్న వెంట సర్జన్ అనే మావటీడు ఉన

న్యూయార్కు పత్తి

న్యూయార్కు-మార్చి 8

ప్రారంభం	33-18
ముగింపు	33-22

మీ యిష్టంవచ్చినది తినండి

హ్యూలెట్స్

మిక్‌శ్చర్

భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది

ఎ.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

86/A. నైనియప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు-3

JWT CJH 1128

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 1-50

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్.

రేపు 2-30 నుండి గొప్ప విడుదల

నీలా ప్రొడక్షన్స్

మంత్రవాది

(తెలుగు)

దర్శకత్వం:- సుబ్రహ్మణ్యం.

అలంకార్- సికింద్రాబాదు

(TRUPIX) —విజయ విడుదల.

భానోదయ వాసపారాలు

మెసర్స్ కళ్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్ ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు ఫోన్ నెం. 4412

హైదరాబాద్, మార్చి 8 (క్వింటల్ ధరలు)

నానకరాంబు	54-00 56-00
గర్కులు	50-00 52-50
పాలకుర్లు	55-00 56-50
34 నంబర్లు	64-00 66-50
బంగారుతీగెలు	66-00 69-00
గుజ్జులు	56-00 58-00
గొట్టెబియ్యం	48-00 51-50
కునుమబియ్యం	58-00 59-50
దొడ్డబియ్యం	52-00 54-05
వెంకటగిరి	56-00 58-00
సాంబర్లు	66-00 69-50
కొత్తసాంబర్లు	60-00 64-00
మాళకులు	30-00 48-00
వరంగల్ సాం. పాం	74-50 75 00
అన్సీ గోధుమలు	57-00 60-00
కుసుమలు	58-00 54-00
కందులు పెద్దవి	39-00 40-00
కందులు చిన్నవి	36-00 37-00
మినుములు	50-00 54-00
సెనగలు	49-00 50-00
తెల్లం కొం	35-00 40-00
పెసళ్ళు కొం	52-00 54-50
ఈత గొన్నలు	38-00 41-00
ప గొన్నలు	32-50 33-50
మిరపకాయలు	80-00 140-00
పసుపు	88-00 91-00
ఉల్లిగడ్డ కొం	14-00 17-00
చింతపండు కొం	55-00 60-00
నల్ల పులువలు	80-00 81-50
తెల్లనువ్వులు	130-00 142-00
సద్దలు	41-00 42-00
పెద్ద కందిపప్పు	55-00 56-00
చిన్న కందిపప్పు	50-00 51-00
సెనగపప్పు	81-00 82-00
పెసరపప్పు	73-00 75-00
మినుపపప్పు	70-00 71-00
ఆముదాలు	62-00 63-10
లంకపిండి	46-00 47-00
ఇలాతిదాన చిం 15	83-00 85-50
యెర్రనువ్వులు	115-00 124-00
యెర్ర కొబ్బర్లు	51-00 52-50
అల్లం	50-00 55-00
యెల్లిగడ్డ	30-00 50-00
పల్కునూనె	213-70
ధనియాలు	85 00 96-00

(3 వ పేజి తరువాయి)

సిండికేటు వారు శ్రీ పండిత్ గోవింద వల్లభ పంత్ మరణానికి సంతాప సూచకముగా బహిరంగ సభను జరిపిరి. సంస్థ అధ్యక్షులు శ్రీ బి.వి. శాండిల్య భారతదేశపు ధ్రువతార నేడు రాలిపోయిదన్నారు.

శ్రీ ముదిగొండవీర రాఘవాచారి వారి జీవిత చరిత్రలోని ముఖ్యాంశములను తెలిపిరి.

కేంద్ర ప్రభుత్వ దేశ వ్యవహార శాఖా మాత్యులు శ్రీ గోవిందవల్లభ పంత్ మరణమునకు నారాయణగూడలోని బాలికలబహుళార్థసాధక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ సంఘము వారు తమ సానుభూతి సంతాపములను వెల్లడించుచూ తీర్మానించారు.

శ్రీయుతులు నేదొండ రామేశ్వర రావు, బ్రహ్మాండం సాంబశివయ్య' శ్రీ గుమ్మలూరి సత్యనారాయణ, కుమారి సౌభాగ్యవల్లి సంస్థకార్యదర్శి శ్రీ శిష్టా జగన్నాథం, శ్రీ జి. రామకృష్ణ కూడా జోహార్లర్పించారు.

తదుపరి 3నిముషముల మౌనం పాటించబడింది.

గాంధీకుటీర్ ప్రాథమికపాఠశాల (ప్రయివేట్) విద్యార్థులు శ్రీ ఎర్రవల్లి అంతయ్య (గాంధీకుటీర్ కమిటీ అధ్యక్షులు) అధ్యక్షతన సమావేశమై పంత్ జీ ఆత్మశాంతికై ప్రార్థనలు జరిపిరి. సమావేశములో జి. వెంకటేశ్వర్లు, పంత్‌నుగురించి ఉపన్యసించి జోహార్లర్పించారు. విమ్మట పాఠశాల మూసివేయబడింది.

దేశవ్యవహారాలమంత్రి శ్రీ పండిట్ వల్లభపంత్ మృతికి గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ అలియాబాదు ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు బుధవారమున సమావేశమై పంత్ ఆత్మశాంతికై రెండునిముషములు నిశ్శబ్దమును పాటించిరి. ఉపాధ్యాయులు అబ్దుల్ హఫీజ్ సాకిబ్, శ్రీ సూర్యనారాయణ శ్రీ పంత్ జీవితమును గూర్చి తెలిపి, విద్యార్థులకు వారి ఆదేశములను పాటించవలయునని చెప్పిరి.

కేంద్ర హోం మంత్రి పండిత గోవిందవల్లభపంత్ మరణానికి తమ సంతాపం తెలుపుటకు, నిన్న యూనివర్సిటీ మహిళా కళాశాల విద్యార్థినులు అధ్యాపక వర్గం దర్బార్ హాలులో సభజరిపారు. సభలో శ్రీ పంత్ సేవా నిరతిని పేర్కొంటూ ఆయనకు జోహార్లు అర్పించారు. తర్వాత ఆయన మృతికి విచార సూచకంగా సభలో 2 నిముషాలు మౌనం పాటించబడింది.

అనంతరం సంస్థకు సెలవు ప్రకటించబడింది.



ఈ సంవత్సరంలోనే సముద్ర ప్రయాణానికి పంపబడగల బ్రహ్మాండమైన అణుశక్తిచోదిత విమానవాహక నౌక. ఇంత పెద్ద నౌక ఇంతకు మునుపు నిర్మాణం కాలేదు. అణురియాక్టర్లతో యిది నడుస్తుంది. 30 నాట్ల పైచిలుకు వేగం ఉండే దీనిలో విమానాలతోపాటు వాటిని నడిపే 4600 మంది కూడా ప్రయాణం చేయవచ్చు.

(మొదటి పేజి తరువాయి)

రేడియో ధార్మిక లోహము

భీమునిపట్నం తాలూకాలో సముద్రి యిసుకలో రేడియో ఆక్టివ్ లోహ పదార్థమున్న దేమో కనుగొనుటకు పరిశోధనలు జరుపబడలేదని శ్రీ ఎం. సత్యనారాయణ రాజుకు ముఖ్యమంత్రి చెప్పారు. అచట లోహము కొద్ది పరిమాణంలోనే లభిస్తుంది గనుక దానిని సమకూర్చు ప్రతిపాదన చేయబడలేదని కూడ ఆయన తెలిపారు.

బ్రాహ్మణపల్లె, చింకదూడలలో 2,56,200 టన్నుల మేలురకం అస్బెస్టాస్ నిధులు కనుగొనబడ్డాయని, కొంత అస్బెస్టాస్ ప్రాంతము మైనింగ్ లీజ్ క్రింద ప్రయివేటు సంస్థలకు ఇవ్వబడిందని, మిగతా ప్రాంతము పరిశీలనలో యుందని ముఖ్యమంత్రి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు సమాధానమిచ్చారు.

పావయ్యపేటలో 61 లంబాడి, హరిజన కుటుంబాలు మాత్రమే అన్యాయంగా ఆక్రమించుకున్న భూములనుండి బేదఖలు చేయబడి పొట్టి అనంతయ్య, తదితరులకు వాటిని పరిహారంగా యివ్వబడినట్లు ఉప ముఖ్యమంత్రి శ్రీ ఎల్లమందా రెడ్డికి విశదం చేశారు. లంబాడీలు, హరిజనులు 15 నేద్యపు బావులు 2 మంచి నీటిబావులు మాత్రమే త్రవ్వారు కాని 55 త్రవ్వలేదని కూడ ఆయన చెప్పారు.

ఆత్మకూరులో రాజకీయ బాధితులకు భూములు

భూముల ప్రత్యేకింపుకై మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు తాలూకా రాజకీయ బాధితులనుండి 40 అభ్యర్థన పత్రములు వచ్చాయని, అందు 34 లో ప్రత్యేకింపునకు కోరబడిన భూముల సర్వే నంబర్లు అవి యున్న గ్రామాలు పేర్కొనబడలేదని, అవసరమైన వివరాలను తెలియజేయుటకు వారు కోరబడినారని, మిగత 8 అభ్యర్థన పత్రములను తహసీల్దారు సరిగానున్నవో లేవో చూచుచున్నారని శ్రీ డి. మురళీధరరెడ్డికి ఉపముఖ్యమంత్రి ప్రత్యుత్తరమిచ్చారు.

ప్రభుత్వ భూములు భూములులేని బీదలకు, రాజకీయ బాధితులకు మాత్రమే యివ్వాలని, భూదాన భూములను బీదరైతులకు పంచాలని, తెలంగాణయందలి రిజర్వు భూములు, ఆంధ్ర ప్రాంతమందలి పోరంబోకు భూములు యేవైతే ప్రభుత్వమునకు అవసరంలేవో ప్రొహిబిటరీ ఆర్డర్ పుస్తకంనుండి తీసివేసి పైవారికి ప్రత్యేకించాలని ప్రభుత్వంచే ఆదేశాలు అంపబడినవని ఉపముఖ్యమంత్రి తెలిపారు.

మేకలేరు ప్రాజెక్టు

పొదిలి తాలూకా యందలి మేకలేరు ప్రాజెక్టును వివరంగా సర్వే చేయుటకు ఆదేశం అంపబడిందని ముక్కు పాపయ్య చెరువు సర్వే పూర్తిచేయబడిందని, అంచనాలు పరిశీలనలో నుండుటవలన దీనికి మంజూరి యివ్వలేదని మంత్రి శ్రీ అల్లూరి చెప్పారు.

ఎయిడెడ్ పాఠశాలలందలి ఉపాధ్యాయులు- వెయిటేజి

ప్రయివేటు యాజమాన్యం నుండి వాస్తగతం చేసుకోబడిన ఎయిడెడ్ పాఠశాలలందలి ఉపాధ్యాయులకు వెయిటేజి యిచ్చుటలో ఎయిడెడ్ పాఠశాలలందలి వారి ఉద్యోగకాలం లెక్కలోకి తీసుకోబడుచున్నదని విద్యామంత్రి తెలిపారు.

శృంగవరపుకోట తాలూకా ధర్మవరమునందలి శ్రీ సన్యాసాస్వర దేవాలయ మరమ్మతును ప్రభుత్వము చేపట్టిందని. మొత్తం మరమ్మతుఖర్చుల అంచన రు. 10,415 చేయబడిందని మంత్రి శ్రీ చంద్రమౌళి చెప్పారు.

ఆక్నూరు గ్రామ క్రొత్త, పాత చెరువుల పనులు 1960- 61లో ఒక గుత్తేదారునకు ఇవ్వబడ్డట్టు జరిగిందని, పనిచేయుచు 16వ మే 28న ఒక హరిజనకూలి చనిపోయినమాట నిజమేనని నష్టపరిహారం ఆ హరిజనుని వారసులకు చెల్లించుటకు కార్మికుల నష్టపరిహార కమీషనర్‌కు యివ్వబడిందని వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ జి. రాములుకు సమాధానమిచ్చారు.

అచ్చు యంత్రాలందు పనిచేయు కార్మికులకు వేతన నిర్ణాయక సంఘమును నియమించు విషయం ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదని శ్రీ ఎమ్. నాగిరెడ్డికి మంత్రి చెప్పారు.

1960 ఆగస్టు మాసం వరకు నాగార్జున ప్రాజెక్టు విషయంలో కార్మికులకు పరిహారం చెల్లించవలసిన కేసులు 33 ఉండినవని. మూసీప్రాజెక్టు విషయంలో అట్టివేవీ లేకుండినవని శ్రీ డి. ధర్మభిక్షం కు శ్రీ రామచంద్రారెడ్డి ప్రత్యుత్తర మిచ్చారు.

రవాణా పరిశ్రమ కరస వేతనాల రేట్లు, వేతనాల ఫిక్సేషని సమయ వ్యవధిని 1959 డిసెంబర్ తర్వాత చేయుటకు ఉద్దేశించబడిన బిల్లు శాసన సభ ఆమోదం పొందుటతోనే ప్రకటింపబడుతాయని శ్రీ వావిలాలకు మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి తెలిపారు.

కావలి కాలువ

నెల్లూరు జిల్లాలో కావలి కాలువ నిర్మాణమునుగూర్చి ప్రభుత్వం ప్రణాళికా సంఘానికి ఎట్టి సలహా కూడ ఇవ్వలేదని శ్రీ బి శంకరయ్యకు మంత్రి శ్రీ అల్లూరి చెప్పారు.

కావలి- కానాపూర్ కాలువను నాగార్జునసాగర్ మొదటి దశ క్రింద చేపట్టక రు. 1 60 కోట్లు ప్రత్యేకించుటకు కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినదని, ఈ మధ్య ఆ ప్రాంతాలరైతులు సమావేశమయి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ కాలువను చేపట్టుటకు అభ్యర్థిస్తూ, తామే ఋణ రూపేణా డబ్బు సహాయంకూడ చేస్తామన్నారని మంత్రి శ్రీ అల్లూరి చెప్పారు. రైతులుచేసిన యీ ప్రతిపాదనలను ప్రభుత్వము పరిశీలించు చున్నదట.

జూదర్లు, దొంగసారా తయారు చేసేవారి అరెస్టు

హైదరాబాదు, మార్చి 8

సుల్తాన్‌బజారు పోలీసుఉద్యోగులు సర్కిల్ యిన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎస్. నాయుడు ఆధ్వర్యాన జరిపిన దాడులలో జూదమాడు తున్నందుకు ముగ్గురు పురుషులను, మద్యనిషేధ చట్టంక్రింద 5 గురు స్త్రీలను అరెస్టు చేశారు. 40 సేర్ల దొంగసారాయిని పోలీసుసిబ్బంది స్వాధీనంచేసుకొన్నది.

పాడిపంటలో స్వయం సమృద్ధత

సాధించవలెనని కేంద్ర ఉపమంత్రి శ్రీ కృష్ణప్ప సూచన

హైద్రాబాదు, మార్చి 8

అఖిలభారత పశు పోషకుల మహాసభలో కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి ఎమ్. వి. కృష్ణప్ప ప్రసంగిస్తూ భారత ప్రభుత్వం పాడిపశువుల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు పరచగలదని తెలిపారు.

మనకుగల పరిమితమైన భూవసతి పెరుగుతున్న జనాభానుబట్టి దేశంలో పాల ఉత్పత్తిని పెంచవలసిన ఆవశ్యకత గలదన్నారు శ్రీ కృష్ణప్ప.

మన దేశంలో మనిషి ఒక్కంటికి సగటున ఎకరం నేల చొప్పున నేద్యంలో ఉంటే అమెరికాలో ఆరు ఎకరాలు రష్యాలో ఏడు ఎకరాలు ఉన్నదని కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి అన్నారు. దేశాన్ని ఆహారం పాడి విషయంలో స్వయంసమృద్ధం చేయాల్సి ఉన్నదన్నారు. పశు సంపదను అభివృద్ధి పరచుకోవాలని మేలి రకం పాడిపశువులు పెంచుకోవాలని సలహా ఇచ్చారు. మూడవప్రణాళికాకాలానికి పశు పోషణకై రు. 2 వందల కోట్లను కోరగా ప్లానింగ్ కమిషన్ రు. వంద కోట్లను మాత్రమే కేటాయించినదని ఈ మొత్తం ఇంకా పెంచబడగలదని ఆశించారు. పండిత్ పంత్ పశు సంపద అభివృద్ధి పట్ల ఎక్కువ శ్రద్ధ తీసుకునేవారని అందువల్ల అఖిలభారత పశుప్రదర్శన పోటీలలో మేలి రకానికి ఇవ్వడానికి వారిపేర ఒక ట్రోఫి ఏర్పరచబడినదని అన్నారు.

డి. బి. ఆర్. మిల్ కార్మికుల సమావేశం

హైద్రాబాద్, మార్చి 8

సంస్థ సిబ్బంది కోరుతున్న కోర్కెలలో తాత్కాలిక బోనస్, కరువు భత్యం; జీతాల స్థిరీకరణ మొదలైనవి యజమానులు అంగీకరించని పక్షంలో ఈ నెల 25 నుంచి నిరాహార దీక్షను ప్రారంభించుటకు నిశ్చయిస్తూ ఈ విషయాన్ని పాలక వర్గం దృష్టిలోకి తీసుకుపోవడానికి కార్యదర్శికి అధికారమిస్తూ డి. బి. ఆర్. మిల్స్ కార్మిక సిబ్బంది సంఘం ఈ నెల 6 న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకొన్నది. ట్రిబ్యునల్‌కు పంపిన వ్యవహారాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుటకు పూనుకోవలసిందని పాలక వర్గాన్ని కోరుతూ సమావేశంలో సభ్యులు మరో తీర్మానం చేశారు.

అందరికి వుపయోగపడే కిరసనాయిలు, అగ్గిపెట్టెలు పొగాకు మొదలైన వాటిపై పన్ను విధించినందుకు నిరసన తెలుపుతూ ప్రతిపాదనను ఉపసంహరించుకోవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థిస్తూ సమావేశంలో తీర్మానం చేయబడింది.

"మనోరమ" బస్సు

హైద్రాబాదు, మార్చి 8

నగరం చూడవచ్చే యాత్రికుల సౌకర్యార్థం వారానికి మూడు సార్లు తిరుగుతున్న "మనోరమ" బస్సు వేళలు వేసవిలో మార్పు చేయబడినవి. ఈ క్రొత్త వేళలు మార్చి 12 నుంచి అమల్లోకి వస్తాయి. ఆ రోజు నుంచి "మనోరమ" యాత్రిక సమాచార శాఖ నుండి ఉదయం 8 గంటలకు బైలుదేరుతుంది. తాజ్‌మహాల్ హోటల్ వద్ద ఉదయం 7-40గంటలకు ఆగుతుంది.

ఆంధ్రప్రదేశ్ నాయీ సేవా సంఘం

అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. శేఖరం తెలంగాణ ప్రాంతంనుండి యీ దిగువ వారిని కార్యవర్గంలోకి నామినేట్ చేశారు: శ్రీ యుతులు ఎస్. బి. కొమరయ్య (ఉపాధ్యక్షుడు), ఎస్. వెంకటస్వామి (కార్యదర్శి), ఎస్. హనుమంత్ (సహాయ కార్యదర్శి), ఎం. నాగయ్య (కోశాధిపతి).

జబల్‌పూర్ బాధితులకు సహాయం

జబల్‌పూర్, మార్చి 8

ఈ మధ్య మత కలహాల వల్ల నష్టపడిన వారు సహాయానికై పెట్టుకున్న 50 దరఖాస్తులు జబల్‌పూర్ జిల్లా మేజిస్ట్రేటు పరిశీలించి రు. 16500 మంజూరు చేశారు.

కేంద్ర హోం శాఖామంత్రి

శ్రీ గోవింద వల్లభ్ పంత్ స్వర్గస్తులయినందువల్ల ఏడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా విచార సూచకం అమలు జరుపనిశ్చయించినందున, మార్చి 9 వ తేదీన జాతీయ పశుగణాభివృద్ధి సంఘం సభ్యులకూ, అఖిలభారత పశు పోషకులకూ ముఖ్యమంత్రి ఇవ్వదలచుకున్న విందు రద్దు చేయబడింది.

రాష్ట్రంలో నర్సరీ ఉద్యోగులు

తగినసౌకర్యాలు మంజూరు

హైదరాబాదు, మార్చి 8

రాష్ట్రంలోని అనేక ఆసుపత్రులను, చికిత్సాలయాలను అభివృద్ధి పరచటంతోనూ, బి. ఎస్. సి (నర్సింగ్), ఆక్సిలరి నర్సింగ్, మంత్రసానులకు శిక్షణలు ప్రారంభించటంతో గతకొలది సంవత్సరాలుగా నర్సరీ సంబంధమయిన సేవ చెప్పుకోదగినంతగా విస్తృతమైంది. వీటన్నిటిలోకి నర్సింగ్ కళాశాల తెరువటంగణనీయమైన విషయంగా భావించవచ్చు.

క్వార్టర్లు, సమిష్టి భోజనాలయాలు ఏర్పాటు చేయడంద్వారా నర్సింగ్ సిబ్బందికి తగినవసతులు కల్పించబడుతున్నవి. వీరికి ఆకర్షణీయమైన జీతాలను ఇచ్చే ఉద్దేశంతో, ఆర్థికశాఖ నుంచి 9-1-59 తేదీగల 73 వ ఉత్తర్వులోనూ, 24-6-59 తేదీగల 104వ ఉత్తర్వులోనూ నిర్ణయించిన జీతాలను ప్రభుత్వం సవరించింది. కరువుభత్యం కాక కొత్త జీతాల స్కేళ్లు క్రింది విధంగాఉంటాయి:-

1 నర్సింగ్ సూపరింటెండెంటు, 1. వ గ్రేడు (గజిటెడ్) రు.250-10-310-15-400, 2 నర్సింగ్ సూపరింటెండెంటు, 2 వ గ్రేడు, నర్సింగ్ ట్యూటర్ 1 వ గ్రేడు. రు. 18 -7న్నర-210-10-300. 3. నర్సింగ్ సూపరింటెండెంటు 3 వ గ్రేడు, హెడ్ నర్సులు, సిస్టర్ ట్యూటర్లు, సీనియర్ సిస్టర్లు, నర్సింగ్ ట్యూటర్ 2 వ గ్రేడు. రు. 150-7న్నర-210-10-250. 4 ఎ. స్టాఫ్ నర్సులు (ఉన్నత గ్రేడు) రు. 90-4-110-5-150-7న్నర-180 బి. మిషన్ మైత్రి మ్డ నర్సులు. రు. 50-2-64-3-85. ఆరోగ్య శాఖ నుంచి 18.1 61 న వెలువడిన 115 వ ఉత్తర్వులో క్రింది భత్యాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఎ. రేషను భత్యం...నెలకు...రు. 30 బి. చాకలి భత్యం...నెలకు...రు. 3. సి. యూనిఫారమ్ భత్యం...రు. 100 (సంవత్సరానికి).

క్వార్టర్లు లభ్యమయినప్పుడల్లా నర్సింగ్ సిబ్బందికి ఆసుపత్రికి చేరువలో ఉచితంగా క్వార్టర్లు యివ్వబడుతవి. క్వార్టర్లు అందుబాటులో లేకపోతే, నెలకు రు. 20ల చొప్పున ఇంటి అద్దె మంజూరు చేస్తూ ఆరోగ్యశాఖ నుంచి 19- 9- 60న 2318వ నెంబరు ఉత్తర్వు వెలువడింది.

ఈ కొత్త స్కేలు ప్రకారం ప్రథమంలో స్టాఫ్ నర్సులు నెలకు మొత్తం రు. 159 (జీతం-90, కరువు భత్యం 36, రేషన్ భత్యం 30,చాకలి భత్యం 3,లు పొందుతారు. ఇదిగాక ఇంటి అద్దె నెలకు రు. 20లు, యూనిఫారం భత్యంక్రింద సంవత్సరానికి రు 100లు ముడతాయి.

రైల్వేశాఖ సప్లిమెంటరీ పద్దులు

న్యూఢిల్లీ, మార్చి 8

రు. 51.98 కోట్ల మొత్తానికి నేడు లోకసభ రైల్వే శాఖ సప్లిమెంటరీ పద్దులు ఆమోదించినది.

సెంట్రల్ రైల్వే

నోటీసు

భారత రైల్వేల చట్టము 55 మరియు 56 సెక్షన్‌ల ననుసరించి 1931 మార్చి 26 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి హైద్రాబాద్ గూడ్స్ షెడ్డులో పడిఉన్న చెడిపోయిన లేక తృణీకరింపబడినట్టి ఆహారధాన్యాలు తదితర డెలివరీ చేయబడని సరుకులు బహిరంగవేలము వేయబడగలవు. ఈ సామాగ్రి సరియైనవర్ణనరకము సంఖ్యను గూర్చి రైల్వే పాలక వర్గము ఎట్టిబాధ్యత వహింపదు, అవసరమని తలచిన హక్కులు ఉంటే ఏవస్తువునైనా ఉపసంహరించుకొనేహక్కును గూడా కలిగి ఉంటుంది. ఈ హక్కులు రెండు రోజులపూర్వము కార్యాలయము పనిచేయు వేళ్లలలో హైద్రాబాద్ గూడ్స్ ఆఫీసులో హక్కులు పెట్టబడు సరుకులు పరీక్షించుకొనవచ్చును.

చెడిపోయిన ఆహార ధాన్యాలు కాయధాన్యాలు పశువులకోళ్లకు ఆహారముగా పనికివచ్చును. అందుకొరకే విక్రయింపబడు చున్న విగూడా. వీనిని కొనువారు తాము పశువులు మరియు కోళ్లకు మాత్రమే ఆహారముగా ఉపయోగించగలమని వ్రాతమూలకముగా వ్రాసి ఇవ్వవలసిఉంటుంది.

రేపు

2-30నుండి ప్రారంభం

రాయల్ రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్

మార్కండేయ- వరంగల్.

మరియు తెలంగాణా అంతటా.

ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

నేడు మధ్యాహ్నం 2-30 నుండి ప్రారంభం

కుటుంబములను పూర్తి వినోదముతో ఆనందపరచు ఉత్తమ చిత్రము.

శ్రీ రామ మోహన్ ప్రొడక్షన్స్:

పచ్చని సంసారం

(నృత్యములు రంగులలో కలవు) (తెలుగు)

తారలు: అంజలిదేవి, తెమిసిగణేశన్, కమలాలక్ష్మణ్, బి. సరోజాదేవి, నాగయ్య.

ప్రభాత్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికింద్రాబాద్ | శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ వరంగల్

ఆటలు: 2-30, 6-0, 9-30.

(Trupix) —డిస్ట్రిబ్యూటర్స్: అన్నపూర్ణా పిక్చర్స్, సికింద్రాబాద్.

Edited Printed and Published by N. Narotham Reddy at the Golkonda Publication Ltd Colonia Printing Press Hyderabad (A. P.)